



# విజయభాను

40 Years of Excellence

విజయవాడ, సోమవారం 14-08-2017 | VIJAYABHANU DAILY VIJAYAWADA EDITION | సంపుటి : 10 | సంచిక : 72 | పేజీలు : 8 | వెల : 1 రూపాయి

## తీవ్ర ఒత్తిడిలో కశ్మీర్ ఉగ్రవాదులు...

న్యూఢిల్లీ: కశ్మీర్‌లో ఉగ్రవాదులు ఇప్పుడు తీవ్ర ఉత్తిడిలో ఉన్నారని, పెద్ద నోట్ల రద్దు, విదేశీ నిధులపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పెద్దఎత్తున దాడులు జరుపుతుండటంతో తీవ్ర నిధుల కొరతను ఎదుర్కోంటున్నారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. ఆదివారంనాడిక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో జైట్లీ మాట్లాడుతూ, ఇవాళ ఏ పెద్ద ఉగ్రవాది కూడా కశ్మీర్‌లో ఉగ్రకార్యకలాపాలకు, ప్రజలను భయభ్రాంతులను చేయడానికి సాహసించే పరిస్థితి లేదని, కొద్దిరోజులుగా వారి మనుగడే ప్రమాదంలో పడిందని చెప్పారు. ఉగ్రవాదులను ఏరివేసేందుకు జమ్మూకశ్మీర్ ప్రజలు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని ప్రశంసించారు. మన దేశం రెండు విధాలైన ముప్పును ఎదుర్కోంటోందని, వీటిలో ఒకటి జమ్మూకశ్మీర్ సరిహద్దు వెంబడి జరుగుతున్న ఘటనలు కాగా, వాపపక్ష తీవ్రవాదం మరొకటని అన్నారు. 'స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో కశ్మీర్ భాగమని ఏనాడూ పాకిస్థాన్ ఒప్పుకోలేదు.



అది పాక్ అసంపూర్తి ఎజెండా. దానికి దీటైన జవాబు ఇండియా ఇస్తూనే ఉంది. 1965, 1971, కార్గిల్ యుద్ధమే ఇందుకు నిదర్శనం' అని జైట్లీ అన్నారు. కాగా, డోక్లాం వ్యవహారంలో భారత్, చైనా మధ్య తలెత్తిన ప్రతిష్ఠంభనపై మాట్లాడేటప్పుడు జైట్లీ సంయమనం కనబరచారు. 'మన భద్రతా బలగాలపై పూర్తి విశ్వాసం ఉంచుదాం' అని ముక్తసరిగా సమాధానమిచ్చారు.

## ఎంతటివారైనా ఉపేక్షించం

**ఇసుక అక్రమ రవాణా ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వం**

**శాఖల మధ్య సమన్వయం అవసరం: జిల్లా ఎస్పీ సర్వశ్రేష' త్రిపాఠి**



మచిలీపట్నం: ఇసుక అక్రమ రవాణా ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వమని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్టత్రిపాఠి అన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆయన వివిధ శాఖల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందరరేగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత ఇసుకపథకం ప్రవేశపెట్టి ఎంతో సాహసోపేతమైన నిర?యం తీసుకుందని, ఈ పథకం ఫలాలు అర్హులకు మాత్రమే అందాలని అన్నారు. అక్రమ రవాణా చేస్తూ ఇతర రాష్ట్రాలకు తరలించేవారు తరువాయి 2లో

## విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద

# రూ.5కే భోజనం

## విశ్వ సేవా పరిషత్ సేవానిరతి

విజయవాడ: దూర ప్రాంతాల నుంచి వచ్చి విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, వారి సహాయకులకు రూ.5కే భోజనం అందించే కార్యక్రమాన్ని విశ్వ సేవా పరిషత్ చేపట్టింది. శనివారం ఆస్పత్రి బయట హైవే సర్వీస్‌రోడ్డుపై ఆస్పత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యులు దివి ఉమామహేశ్వరరావు దీనిని ప్రారంభించారు. ప్రస్తుతం రోజుకు 500 మందికి భోజనాన్ని అందిస్తున్నామని, ఆ సంఖ్య పెంచే ఆలోచన ఉందని విశ్వ సేవా పరిషత్ ట్రస్టీ డాక్టర్ ఓలేటి వేణుగోపాల్ తెలిపారు. స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు ఇచ్చే సహకారంతో సాంబారు, పెరుగు అన్నం



నామమాత్రపు రుసుంతో అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి మాధురి, కోశాధికారి కుమార్ పాల్గొన్నారు.

## తప్పుడు హామీలతోనే మోదీ పాలన

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం తప్పుడు హామీలతోనే కాలం గడుపుతున్నదని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. రైతులు, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన హైదరాబాద్ కర్ణాటక ప్రాంతానికి ప్రత్యేక హెూదా కల్పిస్తూ రాజ్యాంగంలో 371 (జే) అధికరణానికి సవరణలో కీలక పాత్ర పోషించిన రాహుల్‌గాంధీని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సన్మానించింది. ఈ సందంర్భగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పంట రుణాల మాఫీ తమ ప్రభుత్వ పాలసీ కాదని, రైతులను సోమరులను చేయదల్చుకోలేదని అన్నారని రాహుల్ గుర్తు చేశారు. ఇదే ప్రభుత్వం పారిశ్రామిక రుణాలు మాఫీ చేసినప్పుడు 10 మంది అత్యంత సంపన్న పారిశ్రామికవేత్తలు సోమరులు కానప్పుడు



రైతులు ఎలా సోమరులవుతారని రాహుల్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీఎం సిద్దరామయ్య, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గె తదితరులు పాల్గొన్నారు.

## కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ : ముగ్గురు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని బందిపొరా జిల్లాలో ఆదివారం ఉదయం భద్రతా బలగాలపైకి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ప్రస్తుతం భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. శనివారం షోపియాన్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు మృతి చెందారు. ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. ఓ ఉగ్రవాది మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అవనీరా గ్రామంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం రావడంతో శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. గమనించిన ఉగ్రవాదులు భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు.



## ఇంద్రకీలాద్రిపై పవిత్రోత్సవాలు ప్రారంభం

ఇంద్రకీలాద్రి: సంవత్సర కాలంగా స్ప ృశ్య, అస్ప ృశ్య దోష నివారణార్థం ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు వ్కెదిక కమిటీ పర్యవేక్షణలో నిర్వహించనున్న పవిత్రోత్సవాలు గణపతి పూజతో శనివారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. దుర్గమ్మ ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలను శుద్ధి చేసిన అనంతరం అమ్మవారికి స్నపనాభిషేకం నిర్వహించారు.

భక్తులను ఉదయం 8 గంటల నుంచి దర్శనానికి అనుమతించారు. మల్లికార్జున మహా మండపం ఒకటో అంతస్తులో విఘ్నేశ్వర పూజలో ఈవో సూర్యకుమారి పాల్గొని పవిత్రోత్సవాలను ప్రారంభించారు.

పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్టాపన, మండప దేవతా హవనాలు, కూష్మాండ హెూమాలను రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జి. పద్మశేఖర్, కె. సుర్యలత, సీహెచ్ సాంబసుశీలాదేవి పాల్గొన్నారు. లి శ్రావణ మాసంలో పెళ్లి ముహూర్తాలు ఎక్కువగా ఉండటంతో దుర్గమ్మ సన్నిధిలో వివాహం చేసుకున్న నూతన వధూవరులతో



పాటు ఇతర ప్రాంతాల్లో వివాహం చేసుకున్న వారు అమ్మవారి ఆశీస్సుల కోసం ఇంద్రకీలాద్రిపైకి చేరుతున్నారు.

వారికి నూతనంగా నిర్మించిన ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశ్వీర్వచనం చేయడంతో పాటు కుంకుమ ప్రసాదం, గాజులు, శక్తి కంకణాలను అందజేశారు.

## అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయాలి

విజయవాడ: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. విజయవాడ హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లో ఈ సందరరేగా ఈ నెల 16వ తేదీ నుంచి సెప్టెంబరు 17వ తేదీ వరకు చేపట్టబోయే చ్కెతన్యయాత్రకు సంబంధించిన గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బాధితుల ఆవేదనను ప్రభుత్వానికి, ధర్మాసనానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులను హైకోర్టు అటాచ్ చేసిందని, ప్రతి నెలా రూ.వెయ్యి కోట్ల విలువ్కెన ఆస్తులను విక్రయించి బాధితులకు న్యాయం చేయాలని సూచించిందన్నారు.

## 15న సాహితీ ప్రముఖులకు పురస్కారాలు

హైదరాబాద్: 70వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముగ్గురు సాహితీ ప్రముఖులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు అందజేయనుంది. గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, జయరాజ్, ప్రముఖ విద్యాంసుడు శ్రీభాష్యం విజయ సారథికి ముఖ్యమంత్రి కేసీఆర్ పురస్కారాలు అందజేయనున్నారు.

### టేకిట్ ఈజీ



*పాదయాత్రల తాకిడి ఉండేలాఉంది... వాగ్దానాలు కురిపిస్తారు.. నాయకులతో కాస్త జాగ్రత్త !!*

## గోరఖ్‌పూర్ ఆసుపత్రిని సందర్శించిన సీఎం యోగి

గోరఖ్‌పూర్: ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని బీఆర్‌డీ ఆసుపత్రిని ఆదివారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి సీఎం యోగి ఆదిత్యనాథ్ సందర్శించారు. ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయిన ఘటనపై సీఎం ఆరా తీశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను అక్కడి పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. సీఎం యోగి సొంత నియోజకవర్గమైన గోరఖ్ పూర్ ఆసుపత్రిలో దాదాపు 70 మందికి పైగా చిన్నారులు ప్రాణవాయువు అందక మృతి చెందిన ఘటనపై సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన జరగక రెండు రోజుల ముందు సీఎం ఇదే ఆసుపత్రిని సందర్శించి.. అక్కడ వైద్య సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.ఆక్సిజన్ సిలిండర్లు సరఫరా చేసే గుత్తేదారు సంస్థకు బీఆర్‌డీ ఆసుపత్రి బకాయిలు చెల్లించకపోవడంతో



సరఫరాను నిలిపివేశారు. దాంతో 70 మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే ఈ ఘటనపై సీఎం ఉన్నత స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయించి విచారణ చేపట్టారు. ఆదివారం ఉదయం మరో చిన్నారి ప్రాణవాయువు అందక మృతి చెందింది.



# 'మాతృదేవోభవ' కవితాసంపుటి ఆవిష్కరణ



నెల్లూరు : పెన్నా రచయితల సంఘం ఆధ్వర్యంలో టౌన్‌హాల్‌లోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో శనివారం 'మాత ృదేవోభవ' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ధర్మకేతనం సాహిత్య కళాపీఠం (హైదరాబాద్) అధ్యక్షుడు రఘువీరప్రతాప్ కవితా సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాత ృదేవోభవ కవితా సంపుటి ద్వారా రచయిత ముసులూరు నారాయణ అమ్మలకు ప్రేమపూర్వక నీరాజనం అర్పించారన్నారు. పెరసం అధ్యక్షుడు అవ్వారు శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ కవి రామకృష్ణ శ్రీవాత్సవ పాల్గొని పుస్తకాన్ని సమీక్షించారు. తదుపరి 'స్నేహం' అనే అంశంపై కవిసమ్మేళనం నిర్వహించి ఉత్తమ కవితా పురాస్కారాలను అందజేశారు.

అనంతరం రచయిత ముసులూరు నారాయణ దంపతులను, ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెరసం ప్రధాన కార్యదర్శి గుండాల నరేంద్రబాబు, వ్యవస్థాపక అధ్యక్షులు మోపూరు పెంచల నరసింహం, కార్యనిర్వహణ కార్యదర్శి, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# ఎంతటివారైనా ఉపేక్షించం

ఏస్థాయిలో ఉన్నా, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అందుకోసమే సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సరిహద్దుల్లో విస్త ృతంగా చెక్‌పోస్టులు, ఇసుక క్వారీలు, గుర్తించిన చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పకడ్బందీ నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, భూగరగేనులు, రవాణా, పోలీసు శాఖలను సమన్వయ పరిచి సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో సహకరించుకుంటేనే ఉత్తమ ఫలితాలు ఉంటాయని తెలిపారు. పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి: ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ అన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో శనివారం నందిగామ సబ్‌డివిజన్ స్థాయి నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ ఏసమస్య వచ్చినా ప్రజలకు మొదట గుర్తుకొచ్చేది పోలీసులేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి ఒక్కరూ క ృషిచేయాలన్నారు. బాధితులకు అందుబాటులో ఉండేందుకు ప్రతి శనివారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని చెప్పారు. సమాచార మాధ్యమాల్లో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందిస్తామని, క్షేత్రస్థాయిలోనూ అదేవిధంగా విశేష స్పందన చూపాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు తక్షణ న్యాయం అందించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన నేరాల పురోగతిపై ఆరాతీశారు. ఇసుక అక్రమ రవాణా, తప్పిపోయిన ఫిర్యాదులు, మ ృతుల గుర్తింపు విషయాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నందిగామ, జగ్గయ్యపేట సీఐలు పీవీ రమణ, లచ్చునాయుడు, డివిజన్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# మట్టి ప్రతిమ తయారీపై శిక్షణ

గిద్దలూరు : వీధివీధినా వెలిసే వినాయక పందిళ్లలో నిలపడానికి ఇప్పటికే వ్యాపారులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను అమ్మకాలకు సిద్ధం చేస్తున్నారు. వీటిని జలవనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణ దెబ్బతింటోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి గిద్దలూరు మండలం తంబళ్లపల్లెకు చెందిన పర్యావరణ వేత్త వైజా సత్యభూపాల్‌రెడ్డి ఏటా విద్యార్థులకు ఎలా గణపతి మట్టి విగ్రహాలను తయారు చేయాలో శిక్షణ ఇస్తున్నారు. సొంతంగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తు న్నారు. గతేడాది సూర్యా విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులతో ఈ ప్రక్రియ నిర్వహించారు. హీరో హుండా షోరూం నిర్వాహకులు రెండేళ్లుగా వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఆ రంగులు ప్రమాదకరం

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలకు వినియోగించే రంగులు ప్రమాదకరమైనవి. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను పూజించడం, జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల ఇబ్బందులను కొని తెచ్చుకోవాల్సి వస్తోంది.

పర్యావరణానికి మేలు చేసే జీవరాశులు నాశనమైతే మానవ మనుగడే కష్టతరం. మట్టి విగ్రహాలను పూజించాలనే నిబంధనను ప్రభుత్వం అమల్లోకి తీసుకురావాలి. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి.

## విద్యుత్తు ఒప్పంద కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించాలి

నెల్లూరు : విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులకు తెలంగాణ తరహాలో వేతనాలు చెల్లింపులు చేయాలని విద్యుత్తు కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తీర్మానం చేశారు. శనివారం నెల్లూరులో జరిగిన ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. వాటిని అమలు చేసేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర?యించారు. తెలంగాణ తరహాలోనే విలీనం, వేతనాలు శాఖాపరంగా నేరుగా చెల్లింపులు జరగాలని ఉద్యోగ సంఘం నాయకులు, కార్మికులు డిమాండు చేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

బళ్లారి : క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యంగా, ద ృఢంగా ఉంటారు. ప్రతిఒక్కరూ ఆటలాడడాన్ని దిన చర్యగా చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి హెచ్.ఆర్. శ్రీనివాస సూచించారు. బళ్లారి జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బెస్ట్ కళాశాల క్రీడా మైదానంలో జిల్లా స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి హెచ్.ఆర్. శ్రీనివాస, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బద్రినాథ్‌లు ప్రారంభించారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్క రించుకుని ఏటా న్యాయస్థానం సిబ్బందికి, న్యాయవాదుల సంఘం పథాధి కారులకు, న్యాయమూర్తులకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపు ఓటములు సహజమే. క్రీడా సూర్తితో పాల్గొనడమే ముఖ్యమని అన్నారు. సంఘం కార్యదర్శి రవిరాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మొదటిసారి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న పోటీలకు సిరుగుప్ప, సండూరు, బళ్లారి తాలూకాల నుంచి ఎనిమిది జట్లు పాల్గొన్నాయని తెలిపారు. క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, కేరమ్స్, మహిళలకు త్రోబాల్, కేరమ్స్, చందరంగం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విజేతలకు 15న బహుమతులు అందజేస్తామన్నారు. సంఘం అధ్యక్షుడు బద్రినాథ్ టాస్ వేయగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి హెచ్.ఆర్.శ్రీనివాస బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. న్యాయమూర్తులు ఖాసీం చూరిఖాన్, కాత్యాయని, సిద్ధప్ప అంధ్రాళు, ఎ.ఆర్.పఠాణ, ఆనంత కరియమ్మనవర్, సంఘం ఉపాధ్యక్షుడు రామణ్ణ, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## విధానాల స్పష్టతపై

# పార్టీలకు ఆహ్వానం

నంద్యాల : ఉప ఎన్నికల్లో నంద్యాల అభివృద్ధి ప్రతిపాదనలపై పార్టీ విధానాలను ప్రకటించేందుకు పార్టీ నాయకులను ఆహ్వానించామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి తెలిపారు. నంద్యాల అభివృద్ధి గురించి రాజకీయ పార్టీల మధ్య స్పష్టమైన చర్చకు స్వాగతించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సుస్థిర అభివృద్ధి, దీరకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొన్ని ప్రతిపాదనలు పార్టీల ముందు ఉంచుతున్నామని వాటిపై పార్టీల వైఖరి తెలియజేయా లని కోరుతూ ఆ పార్టీల ప్రతినిధులను కోరినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 18న నంద్యాలలోని శశి రెసిడెన్సీ హెూటల్‌లో నిర్వహించే సమావేశంలో రాజకీయ పార్టీల నుంచి స్పష్టమైన వైఖరిని ఆశిస్తున్నా మన్నారు. కేసీ కెనాల్ పరిరక్షణకు గుండ్రేవుల జలాశయం నిర్మాణం, బచావత్ కమిషన్ ద్వారా కేసీ కెనాల్‌కు ఉన్న 10 టీఎంసీల నీటి వాటాను అనంతపురంకు బదిలీ చేస్తే అందుకు ప్రత్యామ్నాయంగా పోతిరెడ్డిపాడు ద్వారా కేటాయించిన 10 టీఎంసీల నీటి విడుదలపై, చట్టబద్ధంగా తుంగభద్ర, క ృష్ణా? నదుల ద్వారా కేటాయించిన 133.70 టీఎంసీల నికర జలాల్లో రాయలసీమ ప్రాజెక్టులకు లభించని 60 టీఎంసీల నీటిని పొందడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులు స్పష్టం చేయాలన్నారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో వీధిమూల ప్రదర్శనను తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైఎన్ రెడ్డి, పుల్లయ్యగౌడ్, పట్నం రాముడు, నాగెళ్ల శివప్రసాద్, దుర్వేశి వెంకటరెడ్డి, పోలూరు మహబూబుబాషా పాల్గొన్నారు.

# జమ్ముతవి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

## ప్రతిరోజూ సంబల్‌పూర్ నుంచి జమ్ముకు రాకపోకలు



బరగఢ్ : సంబల్‌పూర్ నుంచి జమ్ము వెళ్లే జమ్ముతవి ఎక్స్‌ప్రెస్ రైలును సంబల్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభించారు. రైల్వే శాఖా మంత్రి సురేష్ ప్రభు వీడియో కానారెన్స్ ద్వారా దిల్లీలో పచ్చజెండా వూపి రైలు ప్రారంభించగా అదే సమయానికి సంబల్‌పూర్ స్టేషన్‌లో ప్రజాప్రతినిధులు పచ్చజెండా వూపి రైలుని ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభకు సంబల్‌పూర్, బరగఢ్ ఎంపీలు నాగేంద్ర ప్రధాన్, ప్రభాస్ సింగ్, ఎమ్మెల్యే రాశేశ్వరీ పాణిగ్రహి, కుచిండా ఎమ్మెల్యే రబీనాయక్, డీఆర్‌ఎం దినేష్‌కుమార్ సింగ్ వివిధ శాఖల అధికారులు ఎన్‌జీఓలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు స్థానిక ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ 18109 నెంబరు గల జమ్ముతవి ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజు సంబల్‌పూర్‌లో ఉదయం 7.45కి బయలు దేరుతుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5.45కి అటు నుంచి వచ్చే రైలు సంబల్‌పూర్ స్టేషన్‌కి చేరుకుంటుందన్నారు. ఈ సమయం ప్రయాణికులకు అనుకూలమన్నారు. ఇందులో 13 కోచ్‌లున్నాయన్నారు. 3 తృతీయ శ్రేణి, 5 ఏసీ, 2 స్లీపర్, 2 జనరల్ బోగీలు ఉన్నాయన్నారు. దీర్ఘకాలంంగా ఎదురుచూస్తున్న పశ్చిమ ఒడిశా ప్రజల కోరిక నెరవేరిందని ఎంపీలు తెలిపారు. దీని వల్ల అలహాబాద్‌లోని త్రివేణి సంగమం, అమృత్‌సర్ స్వర్ణ మందిరం, అమర్‌నాథ్ వెళ్ల దలచిన యాత్రికులకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.

## రూ.17 కోట్లతో

# పర్యాటక అభివృద్ధి పనులు

విజయవాడ : నాగార్జున సాగర్ అనుపు ప్రాంతంలోని పురావస్తు శాఖకు చెందిన 104 ఎకరాల్లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అభివృద్ధి పనులను రూ.17 కోట్లతో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా అన్నారు. ఏపీ టూరిజం అధికారులు, పురావస్తుశాఖ అమరావతి, సూపరింటెండెంట్ టి.జయలక్ష్మి, ఏపీ టూరిజం కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా తదితర ఉన్నతాధికారులు అనుపు ప్రాంతాన్ని పరిశీలించారు. హైదరా బాద్‌లోని గోల్కొండ, వరంగల్ కోటలో ఏర్పాటు చేసిన విధంగా అనుపులోని క్రీడా ప్రాంగణంలో సౌండ్ సిస్టమ్ ద్వారా బౌద్ధ చారిత్రక విశేషాలను పర్యటకులకు తెలిపేలా సన్నాహాలు చేసేందుకు ప్రణాళిక రచించినట్లు తెలిపారు. అనుపులో జెట్టీ పాయింట్ ఏర్పాటు చేసి స్పీడ్ బోట్లను ప్రవేశపెట్టి పర్యటకులను ఆకర్షించేందుకు అనువుగా ఉంటుందని నివేదిక రూపొం దించినట్లు చెప్పారు. పురావస్తు శాఖకు చెందిన 104 ఎకరాల్లో పర్యటక శాఖ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు పురావస్తు శాఖకు అందజేసినట్లు చెప్పారు. పర్యటకశాఖ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. వారివెంట సాగర్ డీవీఎం శ్యాం ప్రసాద్, నాగార్జునకొండ ఫోర్‌మెన్ హరినాథ్ ఉన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు

# ప్రత్యేక ఏర్పాట్లు

తిరువళ్ళూరు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తిరువళ్ళూరులోని జిల్లా క్రీడా మైదానం ముస్తాబవుతోంది. పోలీసులు, ఎన్ఎస్‌-ఎస్, ఎన్‌సీసీ విద్యార్థుల పూర్వాభినయాలు, దేశభక్తి చాటే సాంస్కృతిక కార్యకలాపాలపై ప్రభుత్వ, ప్రైయివేటు పాఠశాలలో విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఆర్వో ముత్తు తెలిపారు.

## నాయకత్వ లక్షణాలు

# అలవరచుకోవాలి

బళ్లారి : యువతపైనే దేశాభివ ృద్ధి ఆధారపడింది. నాయకత్వ లక్షణాలతో ముందుకు వెళ్లాలని బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి సురేష్ విద్యార్థినులకు సూచించారు. ప్రభుత్వ బాలికల పదవి పూర్వ కళాశాల ఎన్.ఎస్.ఎస్. శిబిరం సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూఢ నమ్మకాలను పారదోలాలంటే ప్రతిఒక్కరూ విద్యావంతులవ్వాలన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రమశిక్షణతో ముందుకు వెళితే లక్ష్యం చేరుకుంటారని తెలిపారు. కళాశాల ప్రధాన ఆచార్యురాలు రోజలిన్ మాలి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలు, సమాజసేవ, ఎన్.ఎస్.ఎస్. కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. స్వచ్ఛ భారత్ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత మాత్రమే కాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు శ్రీనివాసమూర్తి, మల్లికార్జునగౌడ తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలి

బరగఢ్ : బరగఢ్‌లో బిజద విద్యార్థి సంఘ సమావేశం జరిగింది. జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు పవన్ గుప్తా అధ్యక్షతన జరిగిన సభకు మంత్రి స్నేహాంగిని చురియా ముఖ్య అతిథిగా విచ్చేసారు. రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షుడు రణప్రతాప్ పాత్ర్, బరగఢ్ ఎమ్మెల్యే దేబేష్ ఆచార్య జిల్లాకి చెందిన వివిధ కళాశాలల సంఘాల అధ్యక్షులు, బిజద నేతలు కార్యకర్తలు హాజరయ్యారు.

# నిత్యస్మరణీయులు సమరయోధులు


బళ్లారి : సమరయోధుల త్యాగఫలమే మనకు లభించిన స్వాతంత్ర్యం. మహాత్మాగాంధీ, వల్లభాయిపటేల్, సుభాష్‌చంద్రబోస్, బాల గంగాధర తిలక్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సరోజిని నాయుడు తదితర మహనీయులను స్మరించుకోవడం మన ధర్మమని కౌల్‌బజార్ సి.ఐ. ప్రసాద్ గోకులే అన్నారు. కన్నడ సాహిత్య పరిషత్తు జిల్లా విభాగం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ పదవి పూర్వ కళాశాల క్రీడా మైదానంలో కర్ణాటక స్వాతంత్ర్య యోధుల విశేష ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. సమరయోధుల చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని సి.ఐ. సూచించారు. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్‌ల చరిత్ర ఆదర్శనీయమన్నారు. ఉపన్యాసకుడు దేవణ? మాట్లాడుతూ కర్ణాటక చరిత్రలో ఆంగ్లేయులను దీటుగా ఎదిరించిన వారిలో టిప్పుసుల్తాన్, కిత్తూరు రాణిచెన్నమ్మ, సంగోల్లి రాయణ?, సురపుర వెంకటప్ప నాయక, నరగుందద బాబా సాహెబ్, ముండ్రగి భీమ రాయ తదితర యోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. 1857లో గౌరిబిదనూరులో ఉద్యమం ప్రారంభమైంది. అంకోలా సత్యాగ్రహం, శివపుర ధ్వజ సత్యాగ్రహంలో ఆంగ్లేయులు భారతదేశాన్ని వదిలి వెళ్లాలని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎం.డి.విన్సంట్, బసవనగౌడ, ముద్దనగౌడ, సణ్ణ శివరామ, పంపాపతి, సిద్మల్ మంజునాథ, సుధా ధారవార్కర్, చంద్రశేఖర్ ఆచార్ తది తరులు హాజరయ్యారు.

# విద్యార్థుల అధ్యాయం ప్రారంభం




చెన్నై : ఎంజీఆర్ విశ్వవిద్యాలయంలో ఐఈ (ఇండియా) విద్యార్థుల అధ్యాయం (స్టూడెంట్స్ ఛాప్టర్) ప్రారంభమైంది. చెన్నై మదుర వాయల్‌లోని వర్సిటీలో ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్ ఏసీఎస్ అరుణ్‌కుమార్ ఐఈ (ఇండియా) విద్యార్థుల అధ్యాయం ఛైర్మన్ రంగనాథ్ నుంచి సభ్యత్వ పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో విశ్వ విద్యాలయం అదనపు డీన్ రమేష్, రెక్టార్ రవిచంద్రన్, ప్రిన్సిపల్ డైరెక్టర్ అరవిందన్, డీన్ సిరిల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కోర్టు ప్రారంభం



కోయంబత్తూరు : నగరంలో అదనపు కార్మిక కోర్టును హైకోర్టు మదురై బెంచి న్యాయమూర్తి జస్టిస్ సుందర్ ఆరంభించారు.కోయంబత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పొంగియప్పన్, కలెక్టరు హరిహరన్, కోయంబత్తూరు న్యాయవాదుల సంఘం ఛైర్మన్ దండపాణి, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి మధురశేఖర్, జిల్లా మొదటి సెషన్ కోర్టు జడ్జి క్రిస్టోఫర్ తదితరులు హాజరయ్యారు. అద నపు కార్మిక కోర్టుకు మహిళా కోర్టు జడ్జి మని మోళి బదిలీ అయినట్టు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 'ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు అభివృద్ధి చెందాలి'

వేలూరు : అన్ని వర్గాల ప్రజలు లబ్ధిపొందేలా ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు విభాగం అభివ ృద్ధి చెందడానికి విజ్ఞాన వంతులు క ృషి చేయాలని వీఐటీ కులపతి జి.విశ్వనాథన్ విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు విభాగం, మైక్రో అండ్ నానో ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో మైక్రో ఎలక్ట్రానిక్స్ డివైస్ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్ గురించి రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు వీఐటీ ప్రాంగణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగింది. ఈ సదస్సును ప్రారంభించిన వీఐటీ కులపతి విశ్వనాథన్ సీడిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగు టెక్నా లజీ మానవుడి కళాచారాన్నే మార్చే సిందన్నారు. ఈ శాఖ అభివృద్ధితో అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు. ప్రపంచంలోని 50 శాతం మంది మధ్యతరగతి ప్రజల అవసరాలను ఈ శాఖ పూర్తి చేయడంతో పాటు ప్రజల జీవిత నాణ్యతను పెంపొందిస్తోందన్నారు. ఈ సదస్సులో సుమారు 242 పరిశోధనా పత్రాలను సమర్పించగా వాటిలో 146 పరిశోధనా పత్రాలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో బెంగళూరుకు చెందిన గ్లోబల్ ఫౌండరీస్ టెక్నాలజీ అభివృద్ధి డైరెక్టరు శైలశ్రీ నటరాజన్ ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తైవాన్‌కు చెందిన డిసింగ్ హీవా విశ్వవిద్యాలయలయ ఆచార్యులు సాంగ్‌లియో గౌరవాతిథిగా పాల్గొన్నారు.

# పోలీసులపై చర్యలు తీసుకోవాలి

భువనేశ్వర్ : రౌర్కెలాలో వంటగ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌పై పోలీసులు దాడులు చేసి, హింసించిన ఘటనను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వంట గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల సంఘం భువ నేశ్వర్‌లో రాజ్‌భవన్ ఎదుట ధర్నా నిర్వహిం చారు.

గవర్నర్ ఎస్.జి.జమీర్‌కి వినతిపత్రం అందించారు. ధర్నాలో పాల్గొన్న సంఘం అధ్యక్షుడు ఎస్.పి.మహపాత్ర్ విలేఖరులతో మాట్లాడుతూ కారణం లేకుండా రవుర్కెలాలో వంట గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌పై పోలీసులు దాడి చేసి హించారని, ఆ పోలీసులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా డిస్ట్రిబ్యూటర్లు ఆందోళన చేసి గ్యాస్ పంపిణీ నిలిపివేసినట్లు తెలిపారు.

# రూ. 20 లక్షలతో రుద్రభూమి అభివృద్ధి

ఆళ్లగడ్డ న్యాయవాది ఆవుల భాస్కర్‌రెడ్డి దంపతుల ఔదార్యం

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన న్యాయవాది ఆవుల భాస్కర్‌రెడ్డి, లతారెడ్డి దంపతులు పట్టణంలోని హిందూ శ్మశాన వాటిక అభివ ృద్ధికి రూ.20 లక్షల విలువైన స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. భూమి దస్త్రాలను నగర పంచాయతీ కమిషనరు వెంకట్రామిరెడ్డికి అందించారు. పట్టణంలో హిందూ శ్మశాన వాటికకు తగినంత స్థలం లేకపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు పడేవారు. ఖనన, దహన ప్రక్రియలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు కూడా అక్కడ లేవు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు న్యాయవాది దంపతులు నిర్ణయించుకున్నారు. శ్మశాన వాటికకు స్థలంతోపాటు , దహన, నిరీక్షణ గదిని నిర్మించి ఇచ్చారు. కమిషనరు మాట్లాడుతూ శ్మశానం అభివ ృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్మశాన వాటికలో చక్కటి వాతావరణం ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని దాతలు పేర్కొన్నారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

# ధనవంతులను ఓడించి.. గుణవంతులను గెలిపించండి



ఆళ్లగడ్డ : అదే మాటలు.. అదే తీరు.. ఎన్నికల ప్రచారంలో వై.ఎస్. జగన్ మరోసారి ఉరి వ్యాఖ్యలను చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాంటి వ్యక్తికి ఉరిశిక్ష వేసినా తప్పులేదని అన్నారు. గోస్పాడు మండలంలోని ఒంటెలగల, గోస్పాడు, యాళ్లూరు, ఎం.కృష్ణాపురం గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించిన ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నంద్యాల వ్కెపు ఎన్నడూ చూడని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేబినెట్ మంత్రులు ఉప ఎన్నిక ఉండటంతో నంద్యాల రోడ్ల వెంట తిరుగుతున్నారన్నారు. వైకాపా పోటీ పెట్టడం వలనే అభివృద్ధి జపం చేస్తున్నారన్నారు. సాధారణ ఎన్నికల సమయంలో రైతులు, డ్వాక్రా రుణమాఫీల హామీలు ఎక్కడా అమలు చేయలేదన్నారు. రుణమాఫీ కాలేదని ప్రశ్నిస్తే జనాలను భయపెడుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. నెలకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి ప్రకారం ఈ మూడున్నర ఏళ్ల కాలానికి ఒక్కొక్క ఇంటికి రూ.76 వేలు బాబు బాకీపడ్డారన్నారు. ఇలాంటి వారిని ఇంటికి పంపించేయాలన్నారు. అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో అబద్ధాలు చెప్పిన ఆయన కనీసం ముఖ్యమంత్రి అయ్యాక జిల్లాకు వచ్చి పలు రకాల పరిశ్రమలు, యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తానని చెప్పిన మాటలు కూడా నిలబెట్టుకోలేదన్నారు. చౌకదుకాణాల్లో గతంలో ఉచితంగా సరకులు అందేవని, ఇపుడు బియ్యం తప్ప మిగతావి అందుతున్నాయాని ప్రజలను అడిగారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో కేసీ కాల్వ కింద రైతులు రెండేసి పంటలు పండిచేవారని, ఇపుడు కనీసం ఒక్క పంటను కూడా పండించేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సుమారు 7 వేల మంది ఓటర్లు ఉన్న యాళ్లురుకు సరిగా బస్సులు తిరగడం లేదని విద్యార్థులు చెబుతున్నారని, దీన్ని బట్టి చూస్తే బాబు ఎంత అధ్వాన పాలన చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఈ ఉపఎన్నికలో ఓటేస్తే జగన్ సీఎం కాలేకపోవచ్చు కాని 2019లో జరిగే కురుక్షేత్రానికి నాంది పలుకుతుందన్నారు. తన పార్టీ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని మనసారా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పార్టీ గుర్తు అయిన ఫ్యాన్‌ను తిప్పుతూ ప్రజలకు గుర్తు చేశారు. ప్రసంగం మర్చిపోకుండా ఉండేందుకు రాసుకున్న కాగితాలను చదువుతూ వైఎస్ జగన్ మాట్లాడారు.

## ప్రభుత్వ బడిలో
# సంఘం జెండాల ఆవిష్కరణ

కర్నూలు : ప్రభుత్వ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉపాధ్యాయ సంఘం జెండాలను ఆవిష్కరించడం వివాదాస్పదంగా మారింది. ఓ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 10న పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు సంఘం జెండాను ఎగురవేసి నినాదాలు చేశారు. వాస్తవానికి ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థుల మధ్యన సమానత్వ భావనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఏపీ సివిల్ సర్వీసెస్ కాండక్ట్ రూల్స్ 1964 (ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియామావళి), రూల్ 19 ప్రకారం రాజకీయ ప్రేరేపితమైన ప్రసంగాలు, సమావేశాలు, జెండా ఆవిష్కరణలు నిర్వహించడం చట్ట విరుద్ధం. ఈ ఘటనపై విద్యాధికారులు మౌనం వీడక పోవడంపై ఇతర ఉపాధ్యాయ సంఘాలు మండి పడుతున్నాయి. ప్రతి సంఘం ఆవిర్భావ దినోత్సవానికి జెండాలు ఆవిష్కరించడం ప్రారంభిస్తే జెండా దిమ్మెల నిర్మాణాలకు పాఠశాల మైదానం సరిపోదని, నిబంధన ప్రకారం జాతీయ జెండాను మాత్రమే ఎగురవేయాల్సి ఉందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

# నీట్, జేఈఈ మెయిన్స్ కేంద్రం ఏర్పాటు చేయాలి

కర్నూలు : కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నీట్, జేఈఈ మెయిన్స్ కేంద్రాం కర్నూలులో ఏర్పాటు చేయాలని నీట్ సాధన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. శనివారం మద్దూరునగర్‌లోని పింగళిసూరన తెలుగు తోటలో కమిటీ అధ్యక్షుడు నరసింహ అధ్యక్షతన మేధావుల సమావేశం జరిగింది. ఈ సందఠరేగా డాక్టర్ శంకర్‌శర్మ, కేవీ సుబ్బారెడ్డి, డా.చెన్నయ్య మాట్లాడుతూ జిల్లా నుంచి పదివేల మంది ప్రతి సంవత్సరం తిరుపతి, హైదరాబాద్, గుంటూరు, విశాఖపట్టణం తదితర కేంద్రాలకు వెళ్లి పరీక్షలు రాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలులో కేంద్రం ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సాధన కమిటీ ఆధ్వర్యంలో దశల వారీ ఉద్యమాలు చేయాలని తీర్మానిం చారు. ఆ ప్రతులను అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు పంపాలని నిర్ణయించారు.

డాక్టర్ మనోరాజు, నరసింహులు, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పల్ చెన్నయ్య, లలితకళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య, నారాయణ విద్యాసంస్థ అధినేత లింగేశ్వరరెడ్డి, సీవీరామన్ విద్యా సంస్థల అధినేత చంద్రశేఖర్, డాక్టర్ విజయ్ శంకర్ పాల్గొన్నారు.

## ఉపఎన్నిక రోజు
# సూక్ష్మంగా పరిశీలించాలి



కర్నూలు : నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్‌ను ప్రతిక్షణం అతిసూక్ష్మంగా పరిశీలించి ప్రతి అంశాన్ని ఫారం 64లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ సూక్ష్మ పరిశీలకులకు ఆదేశించారు. స్థానిక సునయన ఆడిటోరియంలో ఉప ఎన్నిక పోలింగ్‌కుగాను సూక్ష్మపరిశీలకుల విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో ప్రతి అంశాన్ని నమోదు చేయాలని, పోలింగ్ సమయానికి గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని ఆదేశించారు. మాక్ పోలింగ్ నిర్వహణ, పోలింగ్ సిబ్బంది హాజరు, ఈవీఎంలు, వీవీపాడ్స్ పోలింగ్ సామగ్రి వినియోగం, రాజకీయ పార్టీల ఏజెంట్లతో సన్నద్ధత తదితర అన్ని అంశాలన్నింటిని ఫారం-4లో నమోదు చేయాలన్నారు. పోలింగ్ ప్రారంభ ముగింపునకు సంబంధించిన సమాచారం, రాజకీయ పార్టీల ఏజెంట్ల హాజరు, సెక్టోరల్ అధికారుల సందర్శన వంటి అన్ని వివరాలను ఎన్నికల పరిశీలకులకు నివేదించాలన్నారు. జడ్పీ సీఈవో ఈశ్వర్, ఆదోని ఆర్డీవో సీహెచ్ ఓబులేసులు పవర్ పాయింట్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఆర్డీవో డి.హుసేన్ సాహెబ్, సూక్ష్మ పరిశీలకుల నోడల్ అధికారి ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 18 కిలోల గంజాయి స్వాధీనం

గిద్దలూరు : గిద్దలూరు రైల్వేస్టేషన్ సమీపంలో 9 తగరపు సంచుల్లోని 18 కేజీల గంజాయిని గిద్దలూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సంచులను రవాణా చేస్తున్న కేరళ రాష్ట్రానికి చెందిన అప్పు కుట్టిన్ పిళ్ళై రాజీవ్‌ను దాడి చేసి అదుపులోకి తీసుకున్నామని గిద్దలూరు ఎస్ఐ కె.మల్లికార్జున తెలిపారు. వివరాలు... కేరళ రాష్ట్రానికి చెందిన అప్పు కుట్టిన్ పిళ్ళై రాజీవ్ మూడేళ్ల క్రితం దుస్తుల వ్యాపారం చేసేందుకు విశాఖపట్నం వెళ్లాడు. అక్కడ ఆ వ్యాపారంలో లాభాలు రాక చాలించుకున్నాడు. ఆ సమయంలో విశాఖపట్నం జిల్లా జి.మాడుగుల మండలంలోని మద్దెచెరువు గ్రామానికి చెందిన బోయ ప్రసాద్‌తో పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో గంజాయి అమ్మకాలకు కొరియర్‌గా పనిచేస్తే సులువుగా నగదు సంపాందించవచ్చని తెలపడంతో అప్పు కుట్టిన్ పిళ్ళై రాజీవ్ ఆకర్షితుడయ్యాడు. ఓ ఇద్దరు వ్యక్తులు ఈనెల 9న అనకాపల్లిలో అప్పు కుట్టిన్ పిళ్ళై రాజీవ్, బోయప్రసాద్‌తో పాటు మరో సాధువుకు 9 తగరపు సంచులలో 18 కిలోల గంజాయిని అప్పజెప్పారు. గిద్దలూరు రైల్వేస్టేషన్‌లో ఉంటే ఇద్దరు వ్యక్తులు, మరో సాధువు వచ్చి గంజాయి తీసుకెళతారని తెలిపారు. ఆ క్రమంలో గిద్దలూరుకు అప్పు కుట్టిన్ పిళ్ళై రాజీవ్, బోయ ప్రసాద్, సాధువు గంజాయితో వచ్చారు.

ఆ తగరపు సంచులతో వేచి ఉన్నప్పటికీ సరకు తీసుకవెళ్లే వ్యక్తులు రాలేదు. దీంతో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో బోయ ప్రసాద్, సాధువు వారికోసం బయటకు వెళ్లగా ఆ సమయంలో రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి ఉన్న తగరపు సంచులతో ఉన్న అప్పు కుట్టిన్ పిళ్ళై రాజీవ్‌ను గిద్దలూరు పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడుల్లో సీఐ వి.శ్రీరామ్, ఎస్ఐ కె.మల్లి కార్జున, పోలీసులు పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమాజాభివృద్ధిలో యువత పాత్ర కీలకం



కందుకూరు : సమాజంలో చోటు చేసుకుంటున్న దురాచారాలు, అవినీతి అక్రమాలపై యువత స్పందించి వాటిని నిర్మూలించడంలో కీలకపాత్ర పోషించాలని జిల్లా స్టెప్ సీఈవో బి.రవికుమార్ విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి వేడుకలను స్థానిక ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రారంభించారు. రెడ్‌క్రాస్ సంస్థ సహ భాగస్వామిగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడారు. దేశాభివ ృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, వీటిని యువత సద్వి నియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కంచర్ల శ్రీకాంత్ మాట్లా డుతూ.. యువతే దేశ భవిష్యత్తు అని, భవిష్యత్తు భారతానికి దశాదిశా నిర్దేశం చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందన్నారు.

ఉపాధే లక్ష్యంగా కాకుండా ఉపాధి కల్పనే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం శాంతి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందఠరేగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా ఉపాధ్య క్షుడు డి.ఆంజ నేయులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.లక్ష్మణ రావు, వైస్ ప్రిన్సిపల్ వి.హరి బాబు, మీరావలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత యోగా ధ్యానమందిరం ప్రారంభం

నెల్లూరు : అనుక్షణం.. మనిషి ఏదో ఒక రకమైన ఆలోచనలతో సతమతమైపోతున్నాడు. దీంతో మనశ్శాంతికి దూరమైపోతున్నారు. ధ్యానం ఒకటే ఇందుకు పరిష్కారమని ఇందుకూరుపేట లలితా పరమేశ్వరి ఆశ్రమ పీఠాధిపతి రామాయణ మహేష్ స్వామి తెలిపారు. నెల్లూరు నగరంలోని పరమేశ్వరినగర్‌లో ఆయన ఉచిత యోగా ధ్యానమందిరాన్ని ఆయన ప్రారంభించారు. స్త్రీశిశుసంక్షేమ శాఖ అధికారి ఏ.శేషుకుమారి, రెవెన్యూ అధికారి శేఖర్‌బాబు దంపతులు సమాజ సేవలో భాగంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎడిసన్ ధ్యాన కేంద్రం పేరుతో ఈ కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి డి.జయసాయికిషోర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ నిత్యం ధ్యానం చేయడం వల్ల మనిషి జీవిత చక్రమే మారిపోతుందన్నారు.

జ్యోతి ప్రజ్వలన ఎంత విశేషమైనదో.. తొమ్మిది దీపాలు వెలిగిస్తే ఏ ఫలితాలు వస్తాయో వివరించారు.ఈ సమావేశంలో యోగా మాస్టరు ప్రసన్నకుమార్, మురళీకృష్ణ, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చాలి

పెళ్లకూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు తెదేపా కార్యకర్తలు బాధ్యతను తీసుకోవాలని మాజీ మంత్రి పరస వెంకటరత్నం సనూచించారు. పెళ్లకూరులో తెదేపా మండల పార్టీ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే రెండేళ్లు ముఖ్యమని, ఇంటింటికీ తెదేపా కార్యక్రమాలతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చేసేందుకు కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా గృహాలు వంటి కార్యక్రమాలను అర్హులైన వారందరికీ చేరేలా చొరవ తీసుకొని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సర్ణముఖి ఆనకట్ట ఛైర్మన్ పేరం రమేష్‌బాబు, మండల తెదేపా అధ్యక్షులు వేలూరి మురళీకృష్ణరెడ్డి, నాయకులు దామెర ప్రసాద్‌నాయుడు, సంచి కృష్ణయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకరాచార్యుని విగ్రహావిష్కరణ

ఒంగోలు : ఆదిశంకరాచార్యుల రచనలు అనన్యం, అద్భుతమని చిన్మయారణ్య ఆశ్రమాల అధ్యక్షులు శిలానంద మాతాజీ అన్నారు. ఒంగోలు కోర్టు కూడలిలో గో సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదిశంకరాచార్యుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శంకరాచార్యులు చిన్నతనంలోనే వేదాలన్నిటినీ చదివి తన జ్ఞానాన్ని పెంచుకున్నారన్నారు. కార్యక్రమంలో హ ృషికేష్ చైతన్య, గుర్రం రామ్మోహన్‌రావు, కె.వెంకటసుబ్బయ్య, టి.మల్లికార్జున్‌రావు, టి.హరిప్రసాద్, సుబ్బయ్యశర్మ, ఆర్.కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో ముగిసిన పవిత్రోత్సవాలు

ఒంగోలు: శ్రీగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు ముగిశాయి. ఈ నెల పదో తేదీ నుంచి వివిధ పూజా కార్యక్రమాలు జరగ్గా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. స్వామికి సుప్రభాత సేవ, పంచాంగ పఠనం, పూలంగి సేవ, సర్వ దర్శనం, కుంభారాధన, సుదర్శనారాధన, హోమం తదితరాలు నిర్వహించారు. సాయంత్రం పూర్ణాహుతితో కార్య క్రమాలు ముగిశాయి.

హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు జిల్లా సమన్వయకర్త, ఆలయ వ్యవస్థాపకులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థను విస్మరించిన జగన్

కర్నూలు : రాజకీయ నాయకుల్లో రానురాను విలువలు దిగజారినట్లు కన్పిస్తోందని.. జగన్ వ్యాఖ్యలు ఆయన నియంత ృత్వ పోకడకు నిదర్శనమని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మనం ఉన్నామనే విషయాన్ని ప్రతిపక్ష నాయకుడు మర్చిపోయారని తెలిపారు. నంద్యాల ఉపఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబును తుపాకీతో కాల్చాలి, ఉరి తీయాలని రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారు. మూడేళ్లలో ప్రజా సమస్యలపై జగన్ కాని, ఆయన పార్టీ కాని ఏదైనా పోరాటం చేసిందా అని ఆయన ప్రశ్నించారు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన ధీశాలి చంద్రబాబు అని, ఆయన స్థాయికి ఎదగలేక, చులకనగా మాట్లాడి ముఖ్యమంత్రి ప్రతిష్టను దిగజార్చడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని కేఈ మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్లు దోచుకున్న జగన్ అవినీతి, మోసం గురించి మాట్లాడుతోంటే నవ్వేస్తోందన్నారు. సామాన్య ప్రజలు ప్రార్థనాలయాలకు వెళితే, ఆయన మాత్రం కోర్టుకి వెళ్తారని, ఇలాంటి వ్యక్తా చంద్రబాబును విమర్శించేది అని కేఈ ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా ప్రకటించకపోతే తన ఎంపీల చేత రాజీనామా చేయిస్తానని చెప్పి చివరకు మోదీ కాళ్ల మీద పడ్డారని, తనను కేసుల నుంచి తప్పించాలని కనిపించిన ప్రతిఒక్కరి కాళ్లకు దండం పెట్టారని విమర్శించారు. తెదేపా అభివృద్ధి రాజకీయాలను నమ్ముకుందని, తాము చేసిన అభివృద్ధిని చూపే ప్రజలను ఓట్లు అడుగుతున్నామని, వైకాపాలాగా ప్రజలను రెచ్చగొట్టి వారిలో అభద్రతభావం కలుగజేయటం లేదన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తారని, ముఖ్య మంత్రి చంద్రబాబు 50 వేల మెజార్టీ ఆశిస్తున్నారని, అందుకు అనుగుణంగా తామంతా సమష్టిగా కృషి చేస్తున్నట్లు కేఈ పేర్కొన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పర్వేజ్, నంద్యాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మినీ థియేటర్లతో ప్రయాణికులకు చక్కని వినోదం



ఒంగోలు : ఆర్టీసీ డిపోల్లో నిర్మించనున్న మినీ థియేటర్లతో ఆర్టీసీ ప్రయాణికులతోపాటు అందరికీ చక్కటి వినోదం లభించనుందని ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో కూడిన ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ కమర్షియల్ ఈడీ ఆర్.శశిధర్ అన్నారు. రీజియన్ పరిధిలోని టంగుటూరు, కందుకూరు, మార్టూరు, చీరాల, అద్దంకి డిపోల్లోని ఖాళీ స్థలాలను మినీ థియేటర్ల నిర్మాణానికి కేటాయించాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు తీర్మానించారు.

**ఆర్టీసీ ఈడీ ఆర్.శశిధర్**

అందులో భాగంగా ఈ డిపోల్లో మినీ థియేటర్ల నిర్మాణానికి ఆసక్తిగా ఉన్న ఔత్సాహిక వ్యాపారులతో ఈడీ స్థానిక ఆర్ఎం కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే విజయవాడ ఆర్టీసీ డిపోలో నిర్మించిన మినీ థియేటర్‌కు ప్రయాణికుల నుంచి చక్కటి స్పందన వస్తోందన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా మరో 39 డిపోలను మినీ థియేటర్ల నిర్మాణం కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రకాశం రీజియన్ పరిధిలో మొత్తం అయిదు డిపోలను ఎంపిక చేయగా-టంగుటూరులో 9,980 చదరపు అడుగులు, మార్టూరు తొమ్మిది వేల చదరపు అడుగులు, అద్దంకి 13,140 చదరపు అడుగులు, చీరాల 13,050 చదరపు అడుగులు, కందుకూరులో సుమారు తొమ్మిది వేల చదరపు అడుగుల స్థలాన్ని కేటాయించనున్నట్లు వెల్లడించారు. థియేటర్లు నిర్మించుకునేవారు థియేటర్ల కనీస వైశాల్యం, సీట్ల సామర్థ్యం తదితర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని కోరారు.

ఆర్టీసీ డిపోల్లో ఇప్పటికే ప్రయాణికులకు అనువైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఆర్టీసీ యాజమాన్యం ప్రయత్నిస్తోందని.. డిపోల్లో ఇప్పటికే భారీ తెరల ద్వారా వినోదాన్ని అందిస్తోందని అన్నారు. డిపో ఆవరణల్లోనే మినీ థియేటర్ల ఏర్పాటు ద్వారా వినోదాన్ని కోరుకునే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉండనుందన్నారు. సమావేశంలో ప్రకాశం ఆర్ఎం ఆదాం సాహెబ్, నెల్లూరు జోన్ ఈఈ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## చట్టబద్ధ పాలన పాలకపక్షం బాధ్యత

చండీగఢ్‌లో ఐఏఎస్ అధికారి కుమార్తెను బీజేపీ హర్యానా విభాగం అధ్యక్షుడి కుమారుడు, అతడి మిత్రుడు వెంబడించి అపహరణకు ప్రయత్నించడం, అతడి పట్ల పోలీసులు మొదట్లో ఉపేక్ష వహించడం మహిళల భద్రతారాహిత్యానికి అద్దం పడుతున్నది. ఈ నెల నాలుగవ తేదీ శుక్రవారం రాత్రి వర్ణిక కుందు అనే 29 ఏండ్ల యువతి చండీగఢ్‌లోని ఒక ప్రధాన వీధిలో కారు సొంతగా నడుపుకుంటూ తమ ఇంటికి పోతున్నప్పుడు బీజేపీ నేత సుభాష్ బరాలా కుమారుడు వికాస్, ఆయన మిత్రుడు ఆశిష్ ఆమెను తమ కారులో వెంబడించారు. ఆమె కారును వేగంగా నడుపుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేసేకొద్దీ, దుండగులు దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం వెంటబడ్డారు. వర్ణిక వెల్లడించిన వివరాల ప్రకారం- వారు ఆమె కారును అనేక చోట్ల అడ్డుకున్నారు. ఒకచోట తమ కారును అడ్డుపెట్టి ఆపగలిగారు. వారిలో ఒకరు ఆమె కారు దగ్గరకు వచ్చి కారు అద్దాలపై కొట్టడమే కాకుండా, తలుపు తెరవడానికి ప్రయత్నించాడు. వర్ణిక వారి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తూనే పోలీసులకు సమాచారం అందించడం వల్ల వారు వెంటనే వచ్చి కాపాడారు. పోలీసులు దుండగులు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తక్షణం స్పందించి ఆమెను కాపాడటం ప్రశంసనీయమే. వారు సమయానికి రాకపోతే తన పరిస్థితి ఎట్లా ఉండేదోనని బాధితురాలు కూడా అంటున్నారు. కానీ దుండగులను పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయిన తరువాత పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ, ఆ తరువాత వారు నిర్వహించిన పాత్ర, కేసును నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారనే విమర్శలకు తావిస్తున్నది.

దుండగులు ఒక యువతిని వెంటాడటం, కారు తలుపును తెరిచే ప్రయత్నం చేయడాన్ని బట్టి వారి దురుద్దేశం ఏమిటో తెలుస్తూనే ఉన్నది. కానీ పోలీసులు యువతిని వెంబడించారనే సాధారణ కేసు పెట్టి, వారిని అరెస్టు చేసిన కొద్ది గంటలలోనే బెయిల్‌పై విడుదల చేశారు. ఆ తరువాత కూడా ఆమెను అడ్డుకున్నారు అని మాత్రమే చేర్చారు. తనను అపహరించడానికి ప్రయత్నించారని ఆమె వెల్లడించలేదని పోలీసులు సమర్థించుకున్నారు. కానీ వారు తన కారు తలుపు తెరవడానికి ప్రయత్నించారని, తనను అపహరించాలనేది వారి ఉద్దేశమని స్పష్టమని ఆమె తన రాతపూర్వక ఫిర్యాదులోనే పేర్కొన్నారు. దుండగులు వర్ణికను వెంటాడిన రహదారిపై సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు మొదట అన్నారు. ఈలోగా దుండగుల తరఫున బాధితురాలికి వ్యతిరేకంగా దుష్ప్రచారం మొదలైంది. బీజేపీ నేత ఒకరు ఆ అమ్మాయి రాత్రి పూట బయటకు ఎందుకు వెళ్ళినట్టు అనే రీతిలో వ్యాఖ్య చేశారు. ఆమె ఫేస్‌బుక్‌లో పెట్టుకున్న మిత్రులతో దిగిన ఫొటోలను తప్పుడు అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యానిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. ఇంతలో నాయకులు, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పత్రికల్లో, టీవీల్లో ప్రచారమై, ఒత్తిడి రావడంతో పోలీసులు తప్పనిసరై అపహరణ యత్నం అని చేర్చి నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి వారిని అరెస్టు చేశారు. సీసీటీవీ దృశ్యాలు కూడా బయటకు వచ్చాయి. వాటిలో వర్ణిక కారును దుండగుల కారు వెంటాడుతున్నట్టు స్పష్టంగా ఉన్నది. అయితే ఆమెను అడ్డుకున్న చోట మాత్రం కెమెరాలు పనిచేయడం లేదని అంటున్నారు. దుండగులను అరెస్టు చేసినప్పుడు వచ్చిన వైద్యుడు వారి నోటి నుంచి మద్యం సేవించిన వాసన వస్తున్నదని వెల్లడించారు. అయితే రక్త పరీక్ష చేయించుకోవడానికి వారు నిరాకరించారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడటం సాధ్యం కాలేదు కానీ, వారికి ఆ ఉద్దేశం ఉన్నదనేది స్పష్టం. బాధితురాలు ఒక ఉన్నతాధికారి కుమార్తె కనుక ధైర్యంగా నిలబడి న్యాయం కోసం పోరాడుతున్నారు. కానీ బీజేపీ హర్యానా శాఖ అధ్యక్షుడు తన కుమారుడికి అండగా నిలబడినందుకు, పార్టీ ఆయనను తప్పు పట్టడం లేదు. మొదట్లో పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించారు. చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అయినందు వల్ల అధికార యంత్రాంగం కేంద్రం అజమాయిషీలో ఉంటుంది. తమది భిన్నమైన పార్టీ అని బీజేపీ నేతలు అధికారంలోకి రాకముందే తరచు చెప్పుకునేవారు. కానీ ఇప్పుడు కొడుకు చేసిన తప్పుకు తండ్రిని తప్పుపట్టడమేమిటని అంటున్నారు. నిజమే కానీ, రాజకీయ నాయకులు ఆదర్శ ప్రవర్తన కలిగి ఉండాలె. ప్రతిపక్షాలు ఈ ఉదంతాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూస్తున్నాయి. ఈ సంగతి పక్కన పెడితే దేశంలో చట్టబద్ధ పాలన నెలకొల్పడం పాలకపక్షం బాధ్యత.

# మొబైల్ యూజర్లకు మరో శుభవార్త



న్యూఢిల్లీ : కాల్ ఛార్జీలు, డేటా ప్యాక్‌ల ధరలు దిగివస్తున్న క్రమంలో మొబైల్ వినియోగదారులకు టెలికాం రెగ్యులేటరీ ట్రాయ్ మరో తీపికబురు అందించింది. ఇంటర్‌కనెక్ట్ యూసేజ్ ఛార్జీల(ఐసీయూ)ను తగ్గించేందుకు ట్రాయ్ కసరత్తు చేస్తున్నది. వివిధ ఆపరేటర్లు కాల్స్‌ను కనెక్ట చేసేందుకు వసూలు చేస్తున్న ఐసీయూను ప్రస్తుతం నిమిషానికి 14 పైసల నుంచి 10 పైసలకు తగ్గించనున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో రిలయన్స్ జియో రాకతో మొబైల్ టారిఫ్‌లు ప్రభావితమైన క్రమంలో ఐసీయూ వసూలు కీలక అంశంగా ముందుకొచ్చింది. కస్టమర్లకు ఉచిత కాల్స్ అందించే క్రమంలో ఇంటర్‌కనెక్ట్ యూసేజ్ ఛార్జీలతో జియోపై పెనుభారం పడింది. ఈ ఛార్జీలను పూర్తిగా తొలగించాలని రిలయన్స్ జియో కోరుతుండగా, వీటిని మరింత పెంచాలని ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియావంటి మొబైల్ ఆపరేటర్లు కోరుతున్నారు. మొబైల్ పరిశ్రమ ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ మోడల్స్‌కు మారుతున్న క్రమంలో ఈ ఛార్జీల వసూలు అర్థరహితమని జియో వాదిస్తోంది.

# పాక్ స్వాతంత్ర్య వేడుకలకు ఊహించిన అతిథి

ఇస్లామాబాద్: భారత స్వాతంత్ర్యదినోత్సవానికి ఒక్కరోజు ముందు జరిగే పాకిస్తాన్ ఇండిపెండెన్స్‌డే సెలబ్రేషన్స్‌కు ఈఏడాది ఊహించిన అతిథి హాజరుకానున్నారు. అవును.. ఆ అతిథి.. చైనా ఉన్నత నాయకుడే! చైనీస్ ప్రెసిడెంట్ జిన్‌పింగ్ సూచనమేరకు ఆ దేశ ఉపప్రధాని వాంగ్‌యాంగ్ సోమవారం(ఆగస్టు 14న) జరగనున్న పాక్ 70వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.

రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగే వేడుకలో ప్రధాని షాహిద్ అబ్బాసీతోకలిసి వాంగ్ పాల్గొంటారని పాక్ విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గడిచిన కొన్నేళ్లగా ఆర్థిక, రక్షణరంగాల్లో సహకారం అందిస్తూ చైనా.. పాకిస్తాన్‌కు ఆప్తమిత్రురాలిగా మారడం, అంతర్జాతీయ వేదికలపై పాక్‌కు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి నిర్ణయాలనైనా చైనా వీటో చేస్తున్న తెలిసిందే.

**భారీ బాంబు పేలుడు.. 17 మంది మృతి**

పాకిస్తాన్‌లోని క్వెట్టా నగరంలో శనివారం భారీ పేలుడు సంభవించింది.

ఈ ఘటనలో 17 మంది మరణించగా, 30 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

సిటీలో రద్దీ ప్రాంతంలోని బస్‌స్టాప్ వద్ద నిలిపిఉంచిన కారులో బాంబు అమర్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ దుశ్చర్య ఐసిస్ పనే అయిఉంటుందని అనుమానిస్తున్నారు.

# విరిగి పడిన కొండచరియలు.. భారీగా ప్రాణనష్టం



సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొండచరియలు విరిగిపడటంతో రెండు ప్యాసింజర్ బస్సులు 800 మీటర్ల లోతుగల లోయలో పడిపోయాయి. ఈ ఘటనలో 30 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టాయి. ఇప్పటికీ 8 మంది మృత దేహాలు బయటకు తీసిన రెస్క్యూ టీం పలువురి క్షతగాత్రులను రక్షించి సమీప ఆసుపత్రికి తరలించారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతోంది.

మండి- పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న మూడు వాహనాలపై తెల్లవారు జామున ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటన హిమాచల్ ప్రదేశ్ లోని మండి జిల్లా పదార్ మండలం కొట్రూపి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మనాలి- కట్రా, మనాలి- చంబా రెండు ప్యాసింజర్ బస్సులు ఉండటంతో ప్రాణ నష్టం ఎక్కువగా జరిగింది.

ఒక్కో బస్సులో సుమారు 40 మంది ప్రయాణీకులన్నట్లు తెలుస్తోంది. బస్సులపై పూర్తిగా శిథిలాలు పేరుకుపోవడంతో క్షతగాత్రులను తీయడం ఇబ్బందిగా మారింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశమున్నట్లు పోలీసు అధికారులు భావిస్తున్నారు. ఇలా కొండచరియలు విరిగిపడి ప్రమాదాలు సంభవించడం హిమాచల్ ప్రదేశ్‌లో ఇది మూడో సారి. 1988 సిమ్లా జిల్లా ప్రమాదంలో 45 మంది మృతి చెందగా1994 కుల్లు జిల్లా ప్రమాదంలో 42 మంది మరణించారు.

# నాలుగేళ్లుగా వెంటాడుతున్న పాము!

షాజహాన్‌పూర్: పాము నుంచి తన ప్రాణాలు కాపాడుకునేందుకు ఓ యువకుడు తంటాలు పడుతున్నాడు. ఇందుకోసం నలుగురు బాడీగార్డులను నియమించుకున్నాడు. యువకుడు ఎక్కడకు వెళ్లినా వారందరూ తుపాకులతో కాపలాగా వెళ్తున్నారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకుంది. షాజహాన్‌పూర్ జిల్లాకు చెందిన ఓ 24 ఏళ్ల యువకుడు 2013లో ఓ మగ పామును చంపాడట. అప్పటి నుంచి ఆ మగపాముతో జతకట్టిన ఆడ పాము అతన్ని చంపాలని చూస్తోందట. పాముని చంపిన తర్వాత నుంచి ఆడ పాము తనని కిలోమీటర్ల పాటు వెంటపడిందని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇప్పటివరకూ నాలుగు సార్లు తనపై పాము దాడికి యత్నించిందని, తనని చంపే దాకా వదిలదని అతను భయంతో వణికిపోతున్నాడు. ఆ పామును చంపిన వారికి రూ.5000/- రివార్డు కూడా ఇస్తానని ప్రకటించాడు. పాము తనని ఏమీ చేయకుండా ఉండేందుకు రక్షణంగా నలుగురు గార్డులను కూడా ఏర్పాటుచేసుకున్నాడు. అతను ఎక్కడుంటే అక్కడ ఆ గార్డులు తుపాకులతో కాపలా కాస్తున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారుల స్పందించారు. వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయని.. వాటిలో ఏదో ఒక దాన్నిచూసి తన వెంటపడిందని యువకుడు భావిస్తున్నాడని అన్నారు. పాము వెంటాడటం అనే మాట అతని భ్రమేనని కొట్టిపారేశారు.

# సమయం కవి

## జూదం

జీవితమే - ఓ జూదం
గెల్పు - ఓటమిల ఆట
బ్రతుకు బాట ప్రయాణంలో
ఎన్నుకొన్న వృత్తి - ప్రవృత్తులలో
ప్రయోజకత్వమో! - అప్రయోజకత్వమో!
వృద్ధియో - వృధాయో!
స్థాపితమో! - సమఃస్థాపితమో! ...॥జీ॥
వృత్తి నిన్ను తిండి పెట్టకపోతేను
ప్రవృత్తికి వెల్తేను.
పాముకాటు వేసేనో!
పగడయైకా, పాడెనో! ...॥జీ॥
ఈ అర్థాంగి అదృష్టమో!
నీ పిల్లల దురదృష్టమో!
నీలలాట తిలకమని
సరిపెట్టుకోవడమో! ...॥జీ॥
ఎదుగుదల ఉంటేను
ఎన్నుపోటుదారులు నిఘా లేసి ఉంటారు
తప్పద్రోవ చూపించి
నీ త్రోవను దోచుకొనేరు
ఆ, పరమార్థం తెల్సుకోలేకుంటే;
ఎదుటవాటి గెల్పుకు నాందివేసే వాడి
వైయ్యేవు
నీ బ్రతుకుబాట-ముళ్లు పోదాయెను ..॥జీ॥

రచయిత
యల్.సిద్ధు
7702977293

# పంచాంగం

మాసం : శ్రావణ : తిథి : సప్తమి సా.6.01;
భరణి తె.3.14 మ.వ.1.35ల 3.06

సోమవారం
14-08-2017

**మేషం :** సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. స్త్రీలకు అకాల భోజనం వల్ల ఆరోగ్యంలో ఇబ్బందులు తప్పవు. ఎదుటివారితో మితంగా సంభాషించడం మంచిది. **వృషభం :** పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. కిరణా, ఫ్యాన్సీ, వ్యాపారులకు కలిసివచ్చేకాలం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ ఏకాగ్రత అవసరం. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. ప్రైవేటు సంస్థలలో పొదుపు చేయటం మంచిదికాదని గమనించండి. **మిథునం :** దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊపిరి పీల్చుకుంటారు. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. ఒక స్థిరాస్తి అమర్చుకోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. ప్రయాణాలు అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నిరుద్యోగులు ఉహాగానాలతో కాలం వ్యర్థం చేయకండి. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. **కర్కాటకం :**మత్స్య కోళ్ళ వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. కుటుంబీకులతో కలిసి విందు వినోదాలలో పాల్గొంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయుయత్నాలు ఫలిస్తాయి. సోదరీ, సోదరుల మధ్య సంబంధ బాంధవ్యాలు బాగుగా ఉంటాయి. స్త్రీలకు ఆడంబరాలకు పోయి సమస్యలు తెచ్చుకోకండి. **సింహం :** ఆర్థికంగా బాగుగా స్థిరపడతారు. రాజకీయ నాయకులు, తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. దైవ దర్శనాలలో చురుకుగా పాల్గొంటారు. ఖర్చులు అధికం. వైవాహిక జీవితంలో అనుకోని చికాకులు తలెత్తుటకు ఆస్కారం ఉంది. కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. **కన్య :** హోటల్ తినుబండ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. స్త్రీలకు పనివారితో సమస్యలు తలెత్తుతాయి. కాని వేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో పొదుపు చేయడం మంచిది కాదని గమనించండి. ప్రముఖులను కలుసుకుంటారు. అతిథి మర్యాదలు బాగుగా నిర్వహిస్తారు. **తుల :**స్త్రీలకు ఇరుగు పొరుగు వారి నుంచి సమస్యలు తలెత్తుతాయి. మీ సంతానం మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులు తప్పవు. కొబ్బరి, పండ్లు, పూలు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో జయం చేకూరుతుంది. విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. **వృశ్చికం :** మీ రాక బంధువులకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి అధికమవుతుంది. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. దూర ప్రయాణాలలో వస్తువుల పట్ల మెళకువ అవసరం. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ ఉన్నతిని చాటుకోవడం కోసం ధనం బాగా ఖర్చు చేస్తారు. **ధనుస్సు :**బంధువుల రాకపోకలు అధికమవుతాయి. హోటల్ వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. స్త్రీలకు షాపింగ్ వ్యవహారాల్లో మెళకువ అవసరం. ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం అధిక సమయం వేచి ఉండాల్సి వస్తుంది. సతీసమేతంగా ఒక పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తారు. విదేశాల నుంచి ఆప్తుల రాక సంతోషాన్ని కలిగిస్తుంది. **మకరం :** నిరుద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. మిత్రుల కలయికతో మనశ్శాంతి చేకూరుతుంది. మీ అవసరాలకు ధనం సర్దుబాటు కాగలదు. వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులను ఎదుర్కొంటారు. సంఘంలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. **కుంభం :** ధనమూలక సమస్యలు ఒక కొలికివస్తాయి. వాయిదా పడిన పనులు ఎట్టకేలకు పూర్తి చేస్తారు. విద్యార్థులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. ఆలోచనలు కార్యరూపం దాల్చుతాయి. పదవులు సభ్యత్వాలు, బాద్యతలు స్వీకరిస్తారు. ఖర్చులు అంచనాలను మించుతాయి. విలాసాలకు బాగా వ్యయం చేస్తారు. **మీనం :** వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కని పెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. వాతావరణంలో మార్పు ఎంతో ఆందోళన కలిగిస్తుంది. ఆలయాలను సందర్శిస్తారు. రాజకీయ నాయకులకు ఎదుటివారిని గమనించి ఎత్తుకు పై ఎత్తు వేసి ముందుకు సాగండి. ఇతరుల తప్పిదాలకు సైతం మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది.. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు.ఖర్చులు అధికమవుతాయి.

# గోమాతకు వందనం



ఆవు పాలలోని వివిధ గుణాల కారణంగా ఆవు పాలను అమృతం అని చెప్పబడింది. ఆవుపాలు ఔషదాలలో ఘటకాంశంగా నిలచింది. ప్రతిరోజు మన ఆహారంలో పాల ఉత్పత్తులైన పెరుగు, వెన్న, నెయ్యి మొదలగునవి వాడబడతాయి. ఇతర ప్రాణుల మలాన్ని అశుద్ధంగా చెప్పబడినా, ఆవు పేడ మాత్రం ఎంతో శుభకరమైనదిగా చెప్పబడింది. సైన్స్ ఈ విషయాన్ని అంగీకరిస్తూ ఆవు పేడ చెడువాసన లేనిదేకాక అనుకూల శక్తిని వెల్లడిస్తుందని అని చెప్పడం జరిగింది. మొక్కలకు మరియు చెట్లకు ఆవుపేడ మంచి ఎరువుగా ఉపయోగ పడుతుంది. ఔషధాలలో ఆవు మూత్రం ఎంతో వైభ వాన్ని కలిగివుంది. పూజల్లో సైతం ఆవు మూత్రాన్ని ఉప యోగిం చడం జరుగు తుంది. గొప్ప ఔషధ గుణాలు కలిగిన గోరో జనము ఆవు నుదుటి భాగంలో ఓ సంచి లాంటి దానిలో ఉంటుంది. గోరో జనము ఆయుర్వేదం సూచించే ఓ గొప్పదైన ఔషదం. ఇన్నీ ప్రయోజనాలతో కూడిన, ఎంతో ఉపయోగాత్మకమైన ఆవుకు గోమాత అనే పేరు సార్థకమైనదే.

**పవిత్రతకు చిహ్నం:**

భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారు. గోవు పవిత్రతకు మరియు శుభానికి చిహ్నం. గోవు యొక్క పాలు, మూత్రము మరియు పేడ ఎంతో పవిత్రమైనది. ఆవును దర్శించి రోజులోని పనులు ప్రారంభించదం ఎంతో శుభశకునంగా భావించబడింది. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబు తున్నాయి. ఇన్నీ ప్రయోజనాలతో కూడిన, ఎంతో ఉపయోగాత్మకమైన ఆవుకు గోమాత అనే పేరు సార్థకమైనదే.

**అందరికీ ఆప్తమిత్రుడు:**

మానవ జాతికి ఆప్తమిత్రుడు ఆవు. హజరత్ మహ్మద్ ఆవు పాలలో రసాయనం, ఆవు నెయ్యిలో అమృతముందని, దాని మాంసం తింటే రోగిస్టులవుతారని హెచ్చరించాడు. ఏసుక్రీస్తు ఒక ఎద్దును వధిస్తే ఒక మనిషిని చంపినట్లుగా భావించాలన్నాడు. గాంధీజీ గోరక్షణ స్వరాజ్య ప్రాప్తి కంటే ప్రముఖమైనదిగా పేర్కొన్నారు. గోసంతతిని కాపాడితే ఈశ్వరుడు సృష్టించిన ప్రాణకోటిని రక్షించినట్టే.. స్వామి దయానంద సరస్వతి గోకరుణా నిధిలో ఒక ఆవు తన జీవన కాలంలో లక్షల మందికి పైగా ఒక పూట భోజనాన్ని సమకూర్చ గలదు అని వాఖ్యానించారు. రుగ్వేదం ఆవును అఘన్యా అని.. గోవు ఎవరికీ సాటి లేనిదని యజుర్వేదం.. ఆవు సంపదలకు పుట్టినిల్లని అథర్వణ వేదం వర్ణించాయి. అమృతం సేవిస్తున్నప్పుడు బ్రహ్మ నోటి నుంచి కారుతున్న నురుగ ద్వారా ఆవులు జన్మించాయని, ఆవుల పాలతో సముద్రం ఉద్భవించింది. సముద్ర మథనం జరిగినప్పుడు కామధేనువు అవత రించింది.బ్రహ్మపురాణంలో వ్యాస భగవానుడు సమస్త గోవులు విష్ణు స్వరూపం, అన్ని అవ యాలలో భగవానుడైన కేశవుడు విరాజమానుడై ఉన్నాడు. ఆవు ముఖంలో నాలుగు వేదాలు నిక్షిప్తమై ఉన్నాయని పద్మ పురాణం చెప్పింది. సమస్త వేదాలు ఆనందంతో గోవులను స్తుతిస్తాయి.

ఆవు పాలను తాగిన శ్రీకృష్ణుడు జ్ఞానాన్ని పెంచుకుని లోకాలను ఉద్ధరించడానికి గీతా జ్ఞానాన్ని ప్రబోధించాడు.

శ్రీకృష్ణుడు ప్రత్యక్షం కావాలంటే ఆయనకు ఇష్టమైన గోవులను పూజిస్తే చాలు. కృష్ణ భగవానునికి మరోపేరు గోపాలుడు అంటారు.గోప బాలురతో కూడిన గోవర్ధన పర్వతాన్ని ఎత్తి ఇంద్రుని ప్రకోపం నుంచి గోవులను, సమాజాన్ని రక్షించాడు.

బోళా శంకరుని వాహనం నంది. రుషభ దేవుని చిహ్నం ఎద్దు. శివ మందిరాలలో నంది ప్రతిష్ఠితమై ఉంటుంది. గోస్వామి తులసీదాసు ధర్మార్థ కామ మోక్షాల ఫలాలు ఆవుయొక్క నాలుగు పాదుగు స్థానాలలో నిక్షిప్తమై ఉన్నాయని అభివర్ణించారు. సంత్‌నామ దేవుడు ఢిల్లీ పాదుషా కోరిక మేరకు మృతిచెందిన గోవును బతికించి అందరిని అబ్బురపరిచారు. సిక్కుల పదవ గురువు

## సంకీర్తన

గోవిందసింహుడు చండీదివార్‌లో గోరక్షణ కోసం దుర్గాభవాని నుంచి దీవెనలు పొందారు. హిందువులు గోపూజ జరిపితే పారశీకులు ఆంబోతును ఆరాధిస్తారు.

అక్కడి ప్రాచీన నాణేలపై, పిరమిడ్లపై ఎద్దుల చిత్రాలను చిత్రించేవారు. జైనుల ఆగమాలలో గోవు స్వర్గంలో ఉండదగినదని, దానిని సంహరించతగదని జైనులు పేర్కొన్నారు. భగవాన్ మహావీరుడు గోవులను కాపాడకుండా మానవులను రక్షించడంలో అర్థం లేదన్నారు.

ఆవు వెన్నెముకలో సూర్యకేతు నాడి ఉంటుంది. ఈ నాడి సూర్యుని ప్రకాశంతో మరింత ఇనుమడిస్తుంది. ఈ నాడి చేతన పొందిన క్షణంలో పచ్చని ద్రవాన్ని వదిలిస్తుంది.

అందుకే ఆవు పాలు పచ్చగా ఉంటాయి. విషాన్ని హరించే శక్తి ఆ పాలకు ఉంటుంది. ఆవు నెయ్యి, బియ్యం రెండు కలిపి వేడి చేస్తే శక్తివంతమైన గ్యాస్‌లు, ఇథలిన్ ఆక్సైడ్, ప్రోపలీన్ ఆక్సైడ్ ఉత్పన్న మవుతాయి. ఈ ఆక్సైడ్‌లు జీవన రక్షణగా ఉపయోగపడతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ముఖ్యమంత్రికి అండగా ఉందాం



తెనాలి : కాంగ్రెస్ పార్టీ కుట్ర, కుతంత్రాలతో రాష్ట్రాన్ని విభజించినా, అకుంఠిత దీక్షతో నవ్యాంధ్రప్రదేశ్‌గ అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందరూ అండగా ఉండాలని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు ఇచ్చారు. ఆయన తెనాలిలోని రణరంగ చౌక్‌లో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాన్ని దోచుకోవడం, దాచుకోవడమే పరమావధిగా పనిచేసిన వారి విగ్రహాలు క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల విగ్రహాలు ఉన్న ప్రాంతంలో ఉండడాన్ని ఆయన తప్పు పట్టారు. ఆ ప్రాంత పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మరో అతిథి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ మాట్లాడుతూ అహింస విధానంతో దేశస్వాతంత్ర్యం లభించిందన్నారు. ఈ విధానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుసరిస్తున్నారన్నారు. దీనికి భిన్నంగా ప్రతిపక్ష నేత వైఎస్.జగన్మోహనరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కాల్చి చంపినా పర్వాలేదని, ఉరితీయాలని, కొట్టాలని విమర్శించడం హింసకు హేతవున్నారు. ఎమ్మెల్సీ ఏ.ఎస్. రామకృష్ణ మాట్లాడారు.

# ఆనంద ఆదివారం నిర్వహణలో ఇబ్బందులు

## పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు

గొల్లపూడి : జిల్లాలోని పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించి పరిష్కరిస్తున్నారని, అదే విధంగా ఆనంద ఆదివారం నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను కూడా పరిష్కరించాలని కృష్ణా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు కోరారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శుల సమావేశం విజయవాడ గ్రామీణ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి నెలా మొదటి ఆదివారం ఆ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, కానీ ప్రతి వారం నిర్వహించడం ఆర్థికంగా ఇబ్బందిగా ఉందన్నారు. నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులను భాగస్వాములను చేయాలని, చెక్ పవర్ వారికే ఉందని పేర్కొన్నారు. కొన్ని మండలాలు, పంచాయతీలు కలిసి ఒక్కో వారం నిర్వహించేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. పంచాయతీ కార్యదర్శులను కొందరు ఎంపీడీవోలు, తహసీల్దార్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ విధంగా చేయడం తగదన్నారు. ప్రధాన కార్యదర్శి బి.ఎస్. ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులందరూ ఏపీఎన్జీవో సంఘంలో చేరినట్లుగా వెల్లడించారు. తద్వారా కార్యదర్శుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని 359 మంది కార్యదర్శులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించాలని, సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.వై.దాస్, విజయవాడ డివిజన్ అధ్యక్షుడు గరిమెళ్ళ శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు రమణ, కోశాధికారి ఎ.కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి ఘంటా సత్యసాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ మొక్కల పరిరక్షణపై ఏఎన్‌యూలో సదస్సు

విజయవాడ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్రం, సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఔషధ, ఆర్కిడ్ మొక్కల వైవిధ్యం అనే అంశంపై వచ్చే ఏడాది ఫిబ్రవరి 9 నుంచి 11వ తేదీ వరకు అంతర్జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు సదస్సు నిర్వాహక కన్వీనర్ ఖాసీం చెప్పారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఉపకులపతి ఆచార్య రాజేంద్రప్రసాద్ ఇక్కడ ఆవిష్కరించారు. ప్రపంచంలోని 70వేల ఔషధ మొక్కలు వివిధ వ్యాధుల నివారణకు ఉపయోగిస్తున్నారని ఖాసీం వివరించారు. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల అనేక జాతులు నశించిపోతున్నాయన్నారు. వీటిని సంరక్షించేందుకు తీసుకోవాల్సిన అంశాలను చర్చించేందుకు సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సదస్సుకు వివిధ దేశాల నుంచి అనేక మంది వృక్ష శాస్త్రవేత్తలు హాజరు కానున్నారని వెల్లడించారు. ఈ సదస్సుకు హాజరయ్యే పరిశోధకులు నవంబరు 25 లోపు తమ పత్రాలు పంపించాలని స్పష్టం చేశారు. సదస్సు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రోశయ్య, ఛైర్‌పర్సన్‌గా ఆచార్య విజయలక్ష్మి, సహాయ ఛైర్మన్‌గా డాక్టర్ అమ్మణి వ్యవహరించనున్నారు. సదస్సును దిగ్విజయంగా నిర్వహించాలని వీసీ రాజేంద్రప్రసాద్, రెక్టార్ సాంబశివరావు, రిజిస్ట్రార్ జాన్‌పాల్ సూచించారు.

# వరసిద్ధుని చెంత కలెక్టర్ కుమారుడికి అక్షరాభ్యాసం

కాణిపాకం : స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి చెంత జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న కుమారుడు విక్రమాదిత్యకు అక్షరాభ్యాసం చేశారు. ఈక్రమంలో ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం కలెక్టర్ దంపతులకు స్వామివారి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలను ఏఈవో అందించారు. మూషికమండపంలో విక్రమాదిత్యతో వేదపండితులు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ ప్రాంగణంలోని వీరాంజనేయ స్వామి, నవగ్రహాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ముఖ్యమంత్రి పర్యటన

రేణిగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను చాలా పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి ప్రద్యుమ్న తెలిపారు. ఆయన అధ్యక్షతన విమానాశ్రయంలో ఏఎస్ఎల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రత్యేక విమానంలో ఈ నెల 14న ఇక్కడికి చేరుకుంటారన్నారు. విమానాశ్రయం నుంచి చెక్‌పోస్టు, దామినేడు, అవిలాల, శ్రీ పద్మావతి అతిథిగృహం మీదుగా తారకరామా స్టేడియానికి ఆయన తన వాహనశ్రేణిలో చేరుకుంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో విమానాశ్రయంలో సాధారణ ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. విమానాశ్రయం వద్ద ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏర్పాటు చేయనున్న పాయింట్‌ను పరిశీలించి అక్కడ జాగ్రత్తలను స్థానిక అధికారులకు సూచించారు. సీఎం భద్రత ఎస్పీ సెంథిల్‌కుమార్, అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, తదితరులు పాల్గొన్నారు.

# మైదానంలో భద్రతపై ఐజీ సమీక్ష



తిరుపతి : తిరుపతి నగరంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితోపాటు ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్వీయూ తారకరామ స్టేడియంలో పటిష్ఠ బందోబస్తు చేపట్టారు. ఆగస్టు 15 వేడుకలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్, రాష్ట్ర డీజీపీ సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో వేడుకలు జరిగే ఎస్వీయూ స్టేడియంతోపాటు నగర వ్యాప్తంగా నిఘాను పెంచారు. ఏపీఎస్పీ ఐజీ మీనా, అనంతపురం రేంజీ డీఐజీ ప్రభాకరరావు, అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతి భద్రతపై శనివారం సమీక్షించారు. ఆడిటోరియంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అంతక ముందు స్టేడియంలో పోలీసు విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కవాతు, సాహస కృత్యాలను పరిశీలించి.. కవాతులో పాల్గొనే వారికి సూచనలు ఇచ్చారు.

# చింతలపూడి ఎత్తిపోతలతో మెట్ట భూములకు మేలు : మంత్రి ఉమా



రెడ్డిగూడెం : చింతలపూడి ఎత్తిపోతల పథకంతో పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని 33 మండలాల్లో మెట్ట భూములు సస్యశ్యామలమవుతాయని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మద్దులపర్వ గ్రామానికి సమీపంలో చింతలపూడి ఎత్తపోతల పథకం పనులను ముఖ్యమంత్రి ఈ నెలాఖరులో ప్రారంభిస్తారు. ఈ నేపథ్యంలో పైలాన్ నిర్మాణం, శ్రీరాంపురం గ్రామం దగ్గర సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి ఉమామహేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం వల్ల రెండు జిల్లాల్లో 21 లక్షల ఎకరాలకు నీరు లభిస్తుందన్నారు. కృష్ణా జిల్లాలో ఐదు నియోజకవర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కాల్వల ద్వారా చెరువులు నింపి, కాల్వల అవకాశం లేని చెరువులకు ఎత్తిపోతలు ఏర్పాటు చేస్తామన్నారు. సంవత్సరానికల్లా చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి గోదావరి జలాలు ఈ ప్రాంతానికి అందించి తీరుతామన్నారు. 15 రోజుల్లో పైలాన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దుల పర్వ రెగ్యులేటర్ వద్ద నూజివీడు మైలవరం బ్రాంచి కాల్వలను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన పనుల గురించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలవరం కుడి కాల్వ ఎస్ఈ శ్రీనివాస యాదవ్, ఎన్ఎస్పీ సీఈ వీరరాజు, తెదేపా నాయకులు ఆళ్ళ గోపాలకృష్ణ, వై.పుల్లయ్య చౌదరి, కె.విజయ బాబు, ఎం.నాగేశ్వరరెడ్డి, ఎన్.చెన్నకేశవరావు, బి.రాజా, పి.సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విస్సన్నపేటకు గోదావరి జలాలు

విస్సన్నపేట : నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఎత్తిపోతల పథకం ద్వారా విస్సన్నపేట మండలానికి నీరందించాలనే ప్రక్రియకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. గతం నుంచి ఎడమకాలువపై ఎత్తిపోతల పథకం నిర్మించాలనే వినతిని ఇక్కడి రైతులు కోరుతున్నప్పటికీ, ఉమ్మడి రాష్ట్రంలో ఎడమకాలువకు ఉన్న నీటి లభ్యత తక్కువగా ఉండటంతో ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేయలేదు. ఇటీవల చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా మండలానికి రానున్న గోదావరి జలాలతో అయినా సాగు అవసరాలు తీర్చాలని ఈ ప్రాంత రైతులు కోరుతూ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు వినతిపత్రం అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు మండల నాయకులు తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 6,780 క్యూసెక్కుల వరదనీటిని విడుదల చేసేందుకు ప్రభుత్వం పనులు ప్రారంభించటంతో తిరిగి విస్సన్నపేట ఎత్తిపోతల పథకం నిర్మాణ అంశం తెరపైకి వచ్చింది. ఈ క్రమంలో ఎడమకాలువపై ఎత్తిపోతల పథకం నిర్మించాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరటంతో సాధ్యాసాధ్యాలను విచారించి, నివేదిక అందజేయాలని ఐడీసీ, ఎన్ఎస్పీ అధికారులను సర్కారు ఆదేశించింది. ఈ రెండు శాఖల అధికారులు నరసాపురం వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణం ద్వారా నరసాపురం, మారేమండ, తాతకుంట్ల, విస్సన్నపేట పంచాయతీల్లోని సాగునీటి చెరువులను నింపే అవకాశం ఉన్నట్లు నివేదిక సమర్పించారు.

ఇదిలా ఉండగా, ఈనెల చివరివారంలో గోదావరి జలాల రాకకు సంబంధించిన పనులకు ప్రభుత్వం రూ.4,999 కోట్లు నిధులు విడుదల చేయటంతో పాటు శిలాఫలకం ఆవిష్కరణకు ముఖ్యమంత్రి రానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును శనివారం విస్సన్నపేట మండలానికి చెందిన రైతులు, తెదేపా నేతలు కలిసి విస్సన్నపేట ఎత్తిపోతల పథకం నిర్మాణ విషయమై చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి మంజూరు చేసిన నిధులనే వినియోగించి, విస్సన్నపేట ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి ఉమా ఎన్ఎస్పీ ఎస్ఈ వెంకటరమణ, సీఈ వీర్రాజు, ఈఈ ఎన్.అర్జునరావు తదితరులను ఆదేశించినట్లు తెదేపా మండల అధ్యక్షుడు నెక్కళపు శ్రీనివాసరావు తెలిపారు.

# వేషధారణలో అలరించిన చిన్నారులు

తిరుపతి : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తిరుపతిలో రాష్ట్రస్థాయి వేడుకలను నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక ద్వారకానగర్‌లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు శనివారం 70 రకాల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి వేడుకలను తిరుపతిలో నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా తమ పాఠశాల చిన్నారులతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన, ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకుంటూ 70 మంది చిన్నారులు వేషధారణలతో, భారీ జాతీయ జెండాతో నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిటోనియల్ డయాలసిస్‌పై మరింత అవగాహన



తిరుపతి : దేశవ్యాప్తంగా ఉన్న మూత్రపిండ వ్యాధిగ్రస్తులకు పెరిటోనియకల్ డయాలసిస్ వ్యాధిపై అవగాహన కల్పించాలని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ టి.ఎస్.రవికుమార్ సూచించారు. రెండురోజులుగా తిరుచానూరులోని ఫార్చ్యూన్ గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో జరుగుతున్న పెరిటోనియల్ డయాలసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా 20 వార్షికోత్సవ(పెడికాన్) సదస్సు శనివారం ముగిసింది. దేశవ్యాప్తంగా ప్రఖ్యాత మూత్రపిండవ్యాధి నిపుణులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో పెరిటోనియల్ డయాలసిస్‌పై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం సొసైటీ సభ్యులకు ఉందన్నారు. నిరుపేదలకు పెరిటోనియల్ డయాలసిస్ చేసుకునే ఆర్థిక వెసులుబాటును కలిగించేలా వారికి బీమా పథకాన్ని ప్రారంభించాలని సూచించారు.

భారత దేశంలో పెరిటోనియల్ డయాలసిస్ పితామహులుగా పిలిచే జార్జ్ అబ్రహాం, కృష్ణమూర్తి, గోపాల్‌కృష్ణ, శివకుమార్, రామ్, సంపత్‌కుమార్ చేతులమీదుగా పెరిటోనియల్ డయాలసిస్ ప్రైమర్ అనే నూతన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తకం భారతదేశంలోని 62 మంది వైద్యుల చేత రచింపబడింది. అనంతరం చెన్నైకు చెందిన ప్రముఖ కళైమామణి అవార్డు గ్రహీత గణేషన్ బృందంచే జలతరంగ్ సంగీతోత్సవం ఆహుతులను ఆకట్టుకుంది.

కార్యక్రమంలో మూత్రపిండాల వ్యాధి నిపుణులు, స్విమ్స్ నెఫ్రాలజీ వైద్యులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేయాలి

## అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్ర చైతన్య యాత్ర గోడపత్రిక విడుదల



విజయవాడ : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని అగ్రిగోల్డ్ ఖాతాదారులు, ఏజెంట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. విజయవాడ హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లో ఈ సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుంచి సెప్టెంబరు 17వ తేదీ వరకు చేపట్టబోయే చైతన్యయాత్రకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల ఆవేదనను ప్రభుత్వానికి, ధర్మాసనానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులను హైకోర్టు అటాచ్ చేసిందని, ప్రతి నెలా రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తులను విక్రయించి బాధితులకు న్యాయం చేయాలని సూచించిందన్నారు. కానీ ప్రభుత్వం దీనిని చిత్తశుద్ధితో నిర్వహించడం లేదని విమర్శించారు. ఎనిమిది రాష్ట్రాల్లో 32లక్షల మంది బాధితులుండగా, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో 19.52లక్షల మంది ఉన్నట్లు తెలిపారు. 142మంది బాధితులు బలవన్మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించడంతో పాటు మూడు నెలల్లో డిపాజిట్‌లు సొమ్మును వెనక్కి ఇస్తామన్న చంద్రబాబునాయుడి హామీ ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు.

ఈ నెల 16వ తేదీన శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సులో చైతన్యయాత్ర నిర్వహించి బాధితులను ఏకం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబరు 17న అనంతపురంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధితులకు భరోసా ఇచ్చేందుకే చైతన్య యాత్ర చేపట్టినట్లు స్పష్టం చేశారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం ఆస్తులను వేలం వేయనీయకుండా అడ్డుకుంటున్నారని, వెంటనే యాజమాన్య కుటుంబ సభ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆస్తుల వేలం ప్రక్రియను నిర్వహించేందుకు ఉన్నతాధికారులతో హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, ఉప ప్రధాన కార్యదర్శి బి.వి.చంద్రశేఖరరావు, కమిటీ సభ్యులు కె.రాంబాబు, పి.మురళీకృష్ణ పాల్గొన్నారు.


# ఇసుక అక్రమ రవాణా ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వం

## శాఖల మధ్య సమన్వయం అవసరం: జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

మచిలీపట్నం : ఇసుక అక్రమ రవాణా ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వమని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి అన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆయన వివిధ శాఖల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ప్రవేశపెట్టి ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని, ఈ పథకం ఫలాలు అర్హులకు మాత్రమే అందాలని అన్నారు. అక్రమ రవాణా చేస్తూ ఇతర రాష్ట్రాలకు తరలించేవారు ఏస్థాయిలో ఉన్నా, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అందుకోసమే సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా సరిహద్దుల్లో విస్తృతంగా చెక్‌పోస్టులు, ఇసుక క్వారీలు, గుర్తించిన చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పకడ్బందీ నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, భూగర్భగనులు, రవాణా, పోలీసు శాఖలను సమన్వయ పరిచి సంక్షేమ ఫలాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అన్ని శాఖలు సమన్వయంతో సహకరించుకుంటేనే ఉత్తమ ఫలితాలు ఉంటాయని తెలిపారు. పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి:** ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ అన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో శనివారం నందిగామ సబ్‌డివిజన్ స్థాయి నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసమస్య వచ్చినా ప్రజలకు మొదట గుర్తుకొచ్చేది పోలీసులేనని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. బాధితులకు అందుబాటులో ఉండేందుకు ప్రతి శనివారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని చెప్పారు. సమాచార మాధ్యమాల్లో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే స్పందిస్తామని, క్షేత్రస్థాయిలోనూ అదేవిధంగా విశేష స్పందన చూపాలని అధికారులకు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు తక్షణ న్యాయం అందించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన నేరాల పురోగతిపై ఆరాతీశారు. ఇసుక అక్రమ రవాణా, తప్పిపోయిన ఫిర్యాదులు, మృతుల గుర్తింపు విషయాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నందిగామ, జగ్గయ్యపేట సీఐలు పీవీ రమణ, లచ్చునాయుడు, డివిజన్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# ముఖవర్చస్సుకు క్యారెట్



వంవిాళలకం

అంద మైన మోముంటే అందరూ చాలా బాగుందంటారు. దీనికి రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. కాని ఇంట్లో దొరికే వస్తువులతో ప్రయోగాలు చేసుకోవచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

దీనికి చేయవలసిందల్లా ఒక్కటే... బంగారం లాం టి మేనిమి ఛాయ బంగారంలా మెరవాలన్నా, కంటి ఆరోగ్యం కోసం విటమిన్ ఏ పుష్కలంగా ఉండే క్యారెట్టును వాడాలంటున్నారు. బ్యుటీషియన్స్. ముందుగా ఒక క్యారెట్‌ను తురుముకోవాలి.

అందులో ఒక చెంచా పాలను అందులో కలుపుకొని కాసింత నీటిలో ఉడకబెట్టాలి. చల్లారిన తర్వాత పాలనుకలుపుకుని ముఖానికి, శరీరానికి పట్టిం చండి.

అరగంట అయిన తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరచండి. దీంతో మీ చర్మం కాంతి వంతంగా మారడమే కాకుండా మృదువుగా తయార వుతుంది. ఏదైన వాడే ముందు వాటికి తగిన జాగ్రత్తలు పాటించడం చాలా మంచిది. ఎందుకంటే ప్రస్తుత రోజుల్లో స్కీన్ సమస్యలు దృష్టిలో ఉంచుకుని వాటిని వాడటం మరి మంచిది. అందం గురించి జాగ్రత్తలు తీసుకునే మందు ఆరోగ్యం గురించి జాగ్రత్తలు పాటించడం ఇంకా మంచిది.

# కూర్చోవడం ఎలా?

మనం కూర్చుంటున్న విధానాల గురించి ముందు పరిశీలిద్దాం. మన చుట్టూ కొన్ని వందల సంవ త్సరాల నుంచి రకరకాల కుర్చీలువస్తున్నాయి. కానీ అన్ని కుర్చీల్లోనూ కూర్చోవటం ఎంతవరకు మంచిది? చాలామంది రోజులో గంటల కొద్దీ సమయాన్ని కూర్చో వడానికే కేటాయిస్తారు. అది పనిప్రదేశంలో కావచ్చు, ఇంటిదగ్గర కావచ్చు. వాహనంమీద కావచ్చు - ఎక్క డైనా సరిగ్గా కూర్చోకపోతే వెన్ను మీద అదనపు భారం పడుతుంది. దాంతో వెన్నునొప్పి వచ్చి మనల్ని బాధ పెడుతుంది.

గుంటలా ఉండి వెనుక కొంతవరకు అను కోవడానికి ఉపయోగించే కుర్చీలు మనకి సౌకర్యంగా అనిపించవచ్చు. కానీ వాటివల్ల కూర్చున్నప్రదేశంలో ఇబ్బంది లేకపోయినా వెన్నుమీద ఒత్తిడి పడవచ్చు. మెడవరకు కుర్చీలో తిన్నగా అనుకోవడానికుంటే వెన్ను అంతగా ఇబ్బంది పడకపోవచ్చు. ముందుకి ఒంగి కూర్చోవటం వల్ల కడుపు ప్రాంతంలో ఒత్తిడి కలుగవచ్చు. ఇక్కడ కనిపిస్తున్న బొమ్మని చూడండి ఆభంగిమ గురించి తెలుసుకోండి. - మొదటిది నడుం మీద ఒత్తిడి పడుతుంటుంది. వెన్నుమీద, ప్రేగుల మీద, కడుపుమీద, మూత్రపిండాల మీద, ఎడ్రిన ల్‌గ్లాండ్స్ మీద, ఉదరవితానం మీద, ఛాతిమీద, మెడ, గొంతుల మీద కూడా ఒత్తిడి పడవచ్చు. దంతాల మీద కూడా ఒత్తిడి పడవచ్చు. దానిని నివారించడం అవసరం.

పొట్టకి, తొడకి మధ్య కనీసం 135 డిగ్రీలు ఉండాలి. అలాగే తొడభాగం అంతటికి, కింద పూర్తి ఆధారం ఉండాలి. రెండు పాదాసలూ నేలకు ఆనాలి. నడుంకి కూడా ఆధారం ఉండాలి. ఇలాంటి కూర్చోవడానికి వీలున్న కుర్చీలు మంచిది. ఎదురుగా కంప్యూటర్ గాని, టీవిగాని ఉంటే కళ్ళస్థాయి కంప్యూట్ లేక టీవి పై స్థాయికి సమంగా ఉండాలి. కాళ్ళని క్రాస్‌చేసి కూర్చోవడం, అలాగే చతికిల బడి కూర్చోవడం మంచిది కాదు. కూర్చున్నప్పుడు తొడకంటే మోకాలు పైకి ఉండకూడదు. ఇందాక చెప్పినట్లు 135 డిగ్రీలు ఉండేట్లు తప్పక చూసుకోవాలి. ఇలా ఇంటిదగ్గరె%నా, కార్యాలయాలలో అయినా మంచిది. కారులో కూర్చు న్నప్పుడు కూడా ఈ పద్ధతినే అవలంభించాలి.

ఇంట్లో కొంతమంది పొడుగాటి వాళ్ళు ఉండొచ్చు, కొంతమంది పొట్టివాళ్ళు ఉండవచ్చు. కానీ కుర్చీలు కొనేటప్పుడు పొట్టివాళ్ళను బేస్ చేసుకొని కొంటే మంచిది.

ఖచ్చితంగా చూడాలి అంటే ఎవ్వరి ఎత్తుకు తగ్గట్లు వారికి కుర్చీలు ఉండటం మంచిది. ఇళ్ళల్లో అందరికీ అది వీలు కాదు కాబట్టి తక్కువ ఎత్తున్న వాళ్ళని ఆసరగా చేసుకొని కుర్చీలు కొనుక్కోవటం మంచిది. కుర్చీల గురించే కాకుండా మనందరం తీసుకోవాల్సిన మరో జాగ్రత్త ఉంది. అదేంటంటే ఇంటి దగ్గర కావచ్చు, కార్యాలయాల్లో కావచ్చు, బండిమీద కావచ్చు మరెక్కడైనా కావచ్చు అలాగే కూర్చొని ఉండకుండా కనీసం గంటకు ఒకసారి లేచి ఒక అయిదు నిమిషాల పాటు అప్రాంతంలోనే కొద్దిగా నడవటం, శరీరాన్ని సాగదీసుకోవడం మంచిది.




## అధిక స్వేచ్ఛను పిల్లలకు ఇవ్వకూడదు



ఎంతో మంది పిల్లలు తల్లిదండ్రుల దగ్గర ఎక్కువగా గారాబంగా ఉండి కొన్ని విషయాలలో చేయారాని విషయాలు చేస్తుంటారు. తల్లితండ్రులనుంచి చాలా గారాబం పొందే పిల్లలకు ఏ నియమాలు కాని, నిరాశ కాని, వస్త్రధారణ నియమనిబంధనలు కాని మర్యాద కాని ఉండవని మీరు అనుకుంటారు. నిజమే, కాని వారు ఒక్కరే కాదు. మీ అలవాట్లలో కొన్నిటి మూలంగా మీరు గారాబం చూపించే తల్లితండ్రుల కేటగిరి క్రిందకు వస్తారు అంటే మీరు ఆశ్చర్యపోతారు, నిపుణుల ప్రకారం కూడా, మీరు మీ పిల్లల పట్ల చేస్తున్నది సరిఅయినదిగా భావిస్తుంటారని తెలుస్తున్నది.

చాలామంది తల్లితండ్రులు వారివారి పాత్రను తప్పుగా అర్థం చేసుకుంటున్నారు అని పేరెంటింగ్ ఎక్స్పర్ట్ లియోనార్డ్ సాక్స్, చెస్టర్ దేశం లోని ఫామిలి డాక్టర్, గర్ల్స్ ఆన్ ది ఎడ్జ్ అండ్ బాయ్స్ అడ్రిఫ్ట్' రచయిత చెపుతున్నారు. తమ పిల్లలని టాప్ కాలేజ్‌లో సీట్ సంపాయించటం వాళ్ల నిరాశకు గురి కాకుండా ఉండేందుకు మాత్రమే వారి పాత్ర ఉంటుందని చాలామంది తల్లితండ్రుల అభిప్రాయం. క్లిష్ట పరిస్థితులలో రక్షణ వలయంలాగా తల్లితండ్రులు ఉండాలి కాని పిల్లలని కూడా వాటి యొక్క పరిణామాలను తెలుసుకోగలిగే అవకా శాన్ని,తెలివిని పెంపొందించుకోని వ్వాలి. ఇక్కడ సాధారణంగా తల్లిదండ్రులు ఎందుకు, ఎలా పిల్లలని గారాబం చేస్తారో 5 పాయింట్లలో చెపుతున్నాం.

1. వివాదానికి దూరంగా ఉండటం చాలామంది తల్లితం డ్రులు పిల్లలతో వాదనలు పెంచుకోవటం కన్నా వారి కోరికలని తీర్చటం సులభం అనుకుంటారు, ఫలి తంగా పిల్లలు తల్లి తండ్రులను అలుసుగా తీసుకుంటు న్నారు. ఈ విషయం చాలామంది తల్లితండ్రులలో చూస్తున్నాము. వారు పిల్లల పట్ల కతినంగా ఉండటానికి ఇష్టపడరు.

2. స్కూల్ పని ఒక వంక స్కూల్ హోం వర్క్ సాకుతో చాలా మంది పిల్లలు ఇంట్లో వారి బాధ్యతలనుండి తప్పించుకుం టున్నారు ఎందుకంటే తల్లితండ్రులు చదువుకి సంబంధిం చిన విషయాలపట్ల చాలా శ్రద్ధ చూపిస్తారు. 3. పిల్లలని తమ స్నేహితులలాగా చూడటం కొంతమంది తల్లి తండ్రులు తమ పిల్లలని, అధికారికంగా కాకుండా స్నేహి తులలాగా ఉండాలన్న ప్రయత్నంలో చాలా గారాబం చేస్తారు. 4. నిత్యకృత్యాలు లేదా పరిమితులు లేవు చాలామంది తల్లితండ్రులకు పిల్లలని పెంచటంలో ప్రణాళిక లేకపోవ టం ఒక లోపంగా ఉంటున్నది.

దీనితో, వారి సంసారం లోనే క్రమశిక్షణ లేకపోవటం వలన పిల్లలు కూడా క్రమశిక్ష ణారాహిత్యంగా తయారవుతున్నారు. 5. టెక్నాలజీ పేరుతొ పిల్లలకి బహుమతులు ఈ రోజుల్లో చిన్నవాళ్లకి చిన్న వయస్సున్న పిల్లలకి కూడా మొబైల్ ఫోన్ ఉంటున్నది ఎందుకంటే వారి తల్లితండ్రులను అడిగి, అలిగి మరీ తీసుకుంటున్నారు. కాని ఇది మంచిది కాదు.

# యోగాతో అనునిత్యం ఆరోగ్యం



తరుచుగా అనారోగ్యాలకు గురయ్యే మహిళలు నిత్యం యోగా చేయడం మూలంగా అరోగ్యం కుదుటపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. వివిధ రకాల యోగాసనాల మూలంగా శరీరం, వమనసు రెండు కూడా ప్రశాంతంగా ఉంటాయని వారంటున్నారు. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా ఎంతోగానో ఉపయోగపడుతుందని, మహిళలు ఇంటి పట్టునే ఉండి ప్రతిరోజు ఈ యోగాను చేయడం మూలంగా అన్ని రకాల సమస్యలు పరిష్కారమవుతాయని వారంటున్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం గురించి ఈ వారం తెలుసుకుందాం.

ప్రాణం + ఆయామం = ప్రాణాయమం. ప్రాణమంటే జీవన శక్తి. ఆయామం అంటే విస్తరింపచేయుట లేక నియంత్రించి ఉంచుట అని అర్థం. పతంజలి మహర్షి ప్రసాదించిన యోగ సూత్ర ప్రకారం శ్వాస, ప్రశ్వాసల్ని నియంత్రించి ఉంచడమే ప్రాణాయామం అని నిర్ధారించడం జరిగింది. లోనికి పీల్చే గాలిని శ్వాస అని, బయటికి వదిలే గాలిని ప్రశ్వాస అని అంటారు. శ్వాస ప్రశ్వాసల్ని నియంత్రించడం, క్రమబద్ధం చేయడం ద్వారా అంతర్గత సూక్ష్మప్రాణాన్ని కూడా అదుపులో ఉంచవచ్చు.

**నియమబద్ధంగా**

నాడీమండలం, రక్త ప్రసార ధమనులు, జీర్ణకోశం, మూత్రకోశం మొదలుగా గల వాటన్నిటి యందు ప్రాణం సంచరిస్తూ ఉంటుంది. ప్రాణాయామం వల్ల వాటన్నింటికి శక్తి, రక్షణ కల్పిస్తాయి. కనుకనే ప్రాణాయామేన యుక్తేన సర్వరోగ క్షయ భవేత్'' అంటే ప్రాణాయామం నియమబద్ధంగా ఆచరిస్తే సర్వరోగాలు హరించిపోతాయి అను సూత్రం ప్రచలితం అయింది. ప్రాణానికి ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానమను 5 రూపాలు ఉన్నాయి. ప్రాణానికి స్థానం హృద యం. అపానానికి స్థానం గుదం. సమానానికి స్థానం నాభి. ఉదనానికి స్థానం కంఠం. వ్యానానికి స్థానం శరీరమంతా. శ్వాసక్రియకు ప్రాణం, విసర్జన క్రియకు అపానం, పాచన క్రియకు సమానం, కంఠశక్తికి ఉదానం, రక్తప్రసార క్రియకు వ్యానం తోడ్పడుతాయి.

**రేచకం-పూరకం**

శ్వాసను బయటకు వదిలే క్రియను రేచకం అని, లోపలకి పీల్చే క్రియను పూరకం అని, లోపల గాలిని ఉంచడాన్ని అంతర్ పూరకం అని, తిరిగి బయ టకి వదిలి ఆపి ఉంచడాన్ని బాహ్యకుంభకం అని అంటారు. ఈ క్రియలు ప్రాణాయామానికి సాధనాలు. మెడికల్ సైన్స్ ప్రకారం రెండు ముక్కు రంధ్రాల ప్రయోజనం ఒక్కటే. కాని యోగులు ఈ రెండింటికి మధ్య గల భేదం గ్రహించారు. వారి పరిశోధన ప్రకారం కుడి ముక్కు రంధ్రాన్నుంచి నడిచే గాలి కొద్దిగా ఉష్ణం కలిగిస్తుంది. అందువల్ల దీన్ని వారు సూర్య నాడి లేక సూర్య స్వరం అని అన్నారు. అట్లే ఎడమ ముక్కు రంధ్రం ప్రభావం వల్ల చల్లని దనం అందువల్ల దాన్ని చంద్రనాడి లేక చంద్రస్వరం అని అన్నారు. ఈ రెండిటికి మధ్య సమన్వయం సాదించుటకు యోగ శాస్త్రంలో ప్రాధాన్యం ఇవ్వబడింది. హ అను అక్షరం చంద్రుడికి, ట అను అక్షరం సూర్యు డికి గుర్తుగా నిర్ధారించారు. అందువల్ల హఠ యోగం వెలువడింది. హఠ యోగ మంటే చంద్ర సూర్య నాడులకు సంబంధించిన విజ్ఞానం అన్నమాట. హఠం అనగాబలవంతం అనికాదు. ప్రాణాయామ విజ్ఞానమంతా చంద్ర, సూర్య స్వరాలకు సంబంధించినదే.

ప్రాణాయామం వల్ల కలిగే ప్రయోజనాలు...

1. ఊపిరితిత్తులు బాగా పనిచేస్తాయి.
2. శరీరానికి ప్రాణవాయువు బాగా లభిస్తుంది.
3 . రక్త శుద్ధి జరిగి అందలి చెడు అంతా బయటికి వెళ్లిపోతుంది.
4 . గుండెకు సత్తువ లభిస్తుంది.
5 . మెదడు చురుగ్గా పనిచేస్తుంది.
6 . ప్రేగులు, నరాలు, నాడులు శుభ్ర పడతాయి.
8 . శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
9 . ఆయుష్షు పెరుగుతుంది. ఇది అన్నిటికంటే మించిన విశేషం.

తీసుకోవలసిన జాగ్రత్తలు

- మైదానంలోగాని, తోటలోగాని, తలుపులు తెరచియున్న గదిలోగాని, కంబళీ లేక బట్ట లేక ఏదేనీ ఆసనం మీద కూర్చొని ప్రాణాయామం చేయాలి.
- గాలి విపరీతంగా వీస్తూ ఉంటే ఆ గాలి మధ్య ప్రాణాయామం చేయకూడదు.
- మురికిగా ఉన్న చోట, దుర్వాసన వస్తున్న చోట, పొగ వస్తున్న చోట ప్రాణాయా మం చేయకూడదు.
- సిగరెట్టు, బీడి, చుట్టపొగ వస్తున్న చోట ప్రాణాయామం చేయకూడదు.
- పొట్ట నిండుగా ఉన్నపుడు ప్రాణాయామం చేయకూడదు.
- ప్రాణాయామం చేసే ముందు, చేసిన తరువాత కూడా ఇతర యోగాసనాలు వేయవచ్చు. అయితే చివర శవాసనం వేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలి.

# కేన్సర్‌ను జయిద్దాం!

కేన్సర్‌పై అవగాహన పెంచి, ఆ మహమ్మారిని నియంత్రించి, సత్వర చికిత్స తీసుకునేందుకు యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ కేన్సర్ కంట్రోల్ (యూఐసీసీ) ఒక రోజును కేటాయించింది. అదే.. అంతర్జాతీయ కేన్సర్ దినం.. ఫిబ్రవరి 4!! 2020 నాటికల్లా.. కేన్సర్ కేసులను, మరణాలను గణనీయంగా తగ్గించడమే ఈ రోజు ముఖ్యోద్దేశం. కేన్సర్.. ఒకప్పుడు అరుదుగా ఎక్కడో ఎవరికో వచ్చేది! కానీ ఇప్పుడు ఏ కేన్సర్ ఆస్పత్రిలో చూసినా రోగులు కిక్కిరిసిపోయి కనిపిస్తున్నారు! మారుతున్న జీవనశైలి.. పొగాకు వినియోగం.. అసహజ శృంగారం.. ప్లాస్టిక్ వినియోగం.. కారణాలేవైనాగానీ, కేన్సర్ కేసుల సంఖ్య ఏటికేడాదీ ఆందోళనకరస్థాయిలో పెరుగుతోంది. ఈ దేశం ఆ దేశం అనే తేడా లేదు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉంది. గణాంకాలే ఇందుకు రుజువు. 2013లో సగటున ప్రతి పదిలక్షల మందిలో 700 మంది కేన్సర్ బారిన పడగా.. 2015నాటికి ఈ సంఖ్య సగటున 1000కి చేరుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారమే.. 2015లో ఒక్క భారతలోనే 7 లక్షల మంది కేన్సర్‌కు బలయ్యారు. వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించినా.. కేన్సర్ మరణాల ఉద్ధృతిని ఆపలేకపోతుండటం విషాదం. కేన్సర్‌ను ఎదుర్కోవడంలో ఇన్నాళ్లుగా అనుసరిస్తున్న వైఖరే ఇందుకు కారణమని కొందరు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేన్సర్ వచ్చాక దాన్ని నయం చేయడంపై దృష్టి పెట్టడం వల్ల ఉపయోగం ఉండదని.. దాని వల్ల మరణాల రేటు తగ్గదని, చికిత్స కన్నా కేన్సర్ రాకుండా నివారించే పద్ధతులను లేదా తొలిదశల్లోనే గుర్తించి, సమర్థమైన చికిత్సనందించే విధానాన్ని అనుసరించడమే మేలని వారు సూచిస్తున్నారు. తొలిదశల్లోనే కేన్సర్‌ను గుర్తించేందుకు మారుమూల పల్లెల్లో సైతం కేన్సర్ స్క్రీనింగ్ పద్ధతులను.. అది కూడా తక్కువ ధరల్లో అందరికీ అందుబాటులోకి తేవాలని, ఆ పరీక్షలను అందరూ ఎప్పటికప్పుడు చేయించుకునేలా చూడాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. కేన్సర్ నివారణకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో సంయుక్తంగా కృషి చేస్తే మంచిదని సలహా ఇస్తున్నారు. ఈమేరకు.. కేన్సర్‌ను తొలిదశల్లోనే గుర్తించి, చికిత్స చేయించడానికి కేంద్రం వచ్చే ఐదేళ్ల కాలానికిగాను రూ.15,855 కోట్లు కేటాయించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంది. ప్రాథమిక స్థాయి కేన్సర్ కేర్‌కు సంబంధించి ప్రైవేటు సంస్థలు, ఎన్జీవోలు క్రాస్ సబ్సిడీ మోడళ్లను పరిశీలిస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు కూడా సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా కేన్సర్ నివారణపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇక.. ఈ కేన్సర్ స్క్రీనింగ్ వ్యవస్థలను ప్రజలు వినియోగించుకొనేలా చేయడం కూడా సవాల్‌తో కూడుకున్న పనే. ఉదాహరణకు రొమ్ము కేన్సర్‌నే తీసుకుంటే.. భారతలో దీని బారిన పడుతున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఒక్క 2013లోనే 47,587 మంది ఈ కేన్సర్ బారిన పడి మరణించారు. నిజానికి రొమ్ము కేన్సర్ స్టేజ్ జీరో నుంచి ప్రాణాంతస్థాయికి చేరుకోవడానికి 8 నుంచి 10 సంవత్సరాలు పడుతుంది. ముందే గుర్తిస్తే ప్రాణాపాయమే ఉండదు. శస్త్రచికిత్స అవసరమూ ఉండదు. కానీ, చాలామంది మహిళలు స్క్రీనింగ్‌కు రావడానికి ఇష్టపడరు. తొలిదశల్లోనే గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదనే విషయాన్ని వారికి బాగా తెలిసేలా చెప్పగలిగితేనే ఫలితం ఉంటుంది. పైగా.. కుటుంబంలో ఎవరైనా కేన్సర్ బారిన పడితే ఆర్థికభారం కూడా భరించలేని స్థాయిలో ఉంటుంది. సగటు మధ్యతరగతి భారతీయ కుటుంబాల వార్షికాదాయం కన్నా 20 రెట్ల దాకా కేన్సర్ చికిత్సకు ఖర్చవుతుంది. అదే తొలిదశల్లోనే గుర్తిస్తే ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉంది. అందుకే చాలా పాశ్చాత్యదేశాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నాయి. మనదేశంలోనూ ప్రభుత్వాలు ఈ రెండిటిపైనా (స్క్రీనింగ్, ప్రజలు స్క్రీనింగ్ కేంద్రాలకు వచ్చేలా చేయడం) దృష్టి సారిస్తే కేన్సర్‌ను చాలా వరకూ జయించవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు.

**భారతలో ప్రతియేటా 3.5 లక్షల కేన్సర్ మరణాలు**

భారతలో గుండె సంబంధిత వ్యాధుల కారణంగా సంభవిస్తున్న మరణాల తర్వాత రెండో స్థానం కేన్సర్ మరణాలదేనట! ప్రతియేటా మనదేశంలో మూడున్నర లక్షల మంది కేన్సర్‌తో మరణిస్తున్నారని ఇండియన్ సొసైటీ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్‌సీఆర్) వెల్లడించింది. 2015కు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నివేదికను ఉటంకిస్తూ.. దేశంలో ప్రతి ఏడాది ఏడు లక్షల కొత్త కేన్సర్ కేసులు నమోదవుతున్నాయని పేర్కొంది. కేన్సర్ ద్వారా మరణాలు రానున్న 10-15 ఏళ్లలో మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

**వీటితో తస్మాత్ జాగ్రత్త**

ఊబకాయ బాధితులు, మద్యపానం, ధూమపానం చేసేవారు, రసాయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారు కేన్సర్ బారిన పడే ప్రమాదం ఎక్కువని వైద్యనిపుణులు చెబుతున్నారు. వారి ప్రకారం..

అధిక బరువుతో బాధపడేవారిలో పేగు, క్లోమ కేన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువ.

మద్యపానం చేసేవారికి నోటి, గొంతు కేన్సర్లు వచ్చే ముప్పు అధికం.

ధూమపానం చేసేవారికి నోటి, గొంతు కేన్సర్లతోపాటు ఊపిరితిత్తుల కేన్సర్, మరిన్ని రకాల కేన్సర్లు వచ్చే ప్రమాదం ఉంది. రసాయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారికి ప్రధానంగా మూత్రాశయ కేన్సర్, ఇతర కేన్సర్లు వచ్చే ముప్పు ఎక్కువ.

# చిత్రభాను

## షారుఖ్ చిత్రంలో రజనీకాంత్?





సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను ఎంతగానో ఆరాధిస్తారు బాలీవుడ్ బాద్షా షారుఖ్‌ఖాన్. తలైవా(రజనీ)పై వున్న అభిమానాన్ని చాటుకోవడానికి చెన్నై ఎక్స్‌ప్రెస్ చిత్రంలో లుంగి డ్యాన్స్ గీతాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేశారు. తాజా సమాచారం ప్రకారం షారుఖ్‌ఖాన్ చిత్రంలో రజనీకాంత్ అతిథి పాత్రలో నటించబోతున్నాడని తెలిసింది. వివరాల్లోకి వెళితే...షారుఖ్‌ఖాన్ కథానాయకుడిగా కబీర్‌ఖాన్ దర్శకత్వంలో శిద్యాత్ పేరుతో ఓ చిత్రం తెరకెక్కనుంది. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. ఈ సినిమాలోని ఓ కీలక పాత్రలో రజనీకాంత్ నటించనున్నారని ముంబై సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. షారుఖ్‌ఖాన్ అభ్యర్థన మేరకు ఈ చిత్ర కథాంశాన్ని విన్న రజనీకాంత్ ఇందులో నటించడానికి సుముఖత వ్యక్తం చేశారని చెబుతున్నారు.

ఈ సినిమాలో అమితాబ్‌బచ్చన్ కూడా అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలిసింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం డిసెంబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనుంది. షారుఖ్ సరసన దీపికాపదుకునే కథానాయికగా నటించనుంది.



### ప్రియుడితో
## శృతిహాసన్

చెన్నై సోయగం శృతిహాసన్ గత కొంత కాలంగా లండన్‌కు చెందిన థియేటర్ ఆర్టిస్ట్ మైఖేల్ కోర్సల్‌తో డేటింగ్ చేస్తున్నదని ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ వార్తల్లో నిజం లేదని, అతనెవరో నాకు తెలియదని వివరణ ఇచ్చిన శృతిహాసన్ ఇటీవల ముంబైలో ప్రియుడు మైఖేల్ కోర్సల్‌తో కలిసి హంగామా చేయడం ప్రస్తుతం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. టిగ్మాన్షు దుల్షియా దర్శకత్వంలో రూపొందించిన రాగ్ దేష్ సినిమా పివ్యూని ఇటీవల ముంబైలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రియుడు మైఖేల్‌తో కలిసి హాజరైన శృతిహాసన్ అక్కడికి వచ్చిన వారందరిని ఆశ్చర్యపరిచింది. కార్యక్రమం అనంతరం శృతి, ప్రియుడు మైఖేల్ చేయి చేయి పట్టుకుని బయటికి రావడం విశేషం. ఓ మ్యూజిక్ కాన్సెర్ట్ కోసం కొన్నేళ్ల క్రితం లండన్ వెళ్లిన శృతికి ఓ స్నేహితురాలి ద్వారా మైఖేల్‌తో పరిచయం ఏర్పడిందని, అది ప్రేమగా మారిందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. శృతిహాసన్ మాట్లాడుతూ నా వ్యక్తిగత జీవితం గురించి ప్రతి ఒక్కరికీ చెప్పాల్సిన అవసరం నాకు లేదు. వ్యక్తిగత విషయాల్ని రహస్యంగా ఉంచడానికే ఇష్టపడతాను. ఎవరో ఏదో అన్నారని ప్రతీ విషయానికి స్పందించను అని తెలిపింది. కాటమరాయుడు తరువాత హిందీ చిత్రాలపై దృష్టిపెట్టిన శృతిహాసన్ తాజాగా టిగ్మాన్షు దుల్షియా దర్శకత్వంలో రూపొందనున్న యారా చిత్రానికి ఓకే చెప్పేసింది. 1945 నాటి పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్‌పైకి రానుంది.



## యుద్ధం శరణం రిలీజ్ వాయిదా...

కారణాలు ఇవీ అని ఖచ్చితంగా చెప్పలేం గానీ... ఆగస్టు 24కు అనుకున్న అక్కినేని నాగచైతన్య సినిమా 'యుద్ధం శరణం' ఆ తేదీ నుంచి వాయిదా పడిపోయింది. ఈ చిత్రాన్ని రెండు వారాలు ఆలస్యంగా సెప్టెంబరు 8న రిలీజ్ చేయాలని ఫిక్సయ్యారు. ఆగస్టు చివరి వారంలో 'అర్జున్ రెడ్డి' తప్ప వేరే సినిమా ఏదీ లేదు. ఆ సినిమాకు క్రేజ్ ఉన్నప్పటికీ దాన్ని మరీ పెద్ద పోటీగా ఏమీ భావించాల్సిన పని లేదు. చైతూ సినిమా వస్తే అదే ప్రేక్షకులకు ఫస్ట్ ఛాయిస్ అవుతుంది. గట్టి పోటీ అనుకున్న సినిమాలూ ఈ వారంతో అయిపోయాయి. వచ్చే వారానికి ఆనందో బ్రహ్మ', వీఐపీ-2' షెడ్యూల్ అయి ఉన్నాయి.

ఈ సినిమాలపై పెద్దగా అంచనాల్లేవు కానీ.. తర్వాతి వారం రావాల్సిన రెండు సినిమాల మీద ప్రేక్షకులకు మంచి అంచనాలే ఉన్నాయి. ఇక ముందుకు చూస్తే 24 ప్రాంతం లో పెద్ద పోటీ ఇచ్చే సినిమాలు కూడా ఏం లేవు. దేవరకొండ విజయ్ అర్జున్ రెడ్డి ఆ టైమ్ లోనే ఉన్నా... మరీ ఆమాత్రం పోటీ లేకుండా ఉండటం కష్టం. ఎందుకు వెనక్కి జరిగారు అని అడిగితే మాత్రం బహుశా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసి ఆ సమయానికి సినిమా రిలీజ్ చేయడం కష్టమవుతుందని భావిస్తున్నట్లు చెబుతున్నారు.సెప్టెంబరు తొలి వారంలో బాలయ్య పైసా వసూల్' వస్తుండగా.. రెండో వారంలో మంచు మనోజ్ ఒక్కడు మిగిలాడు'.. నారా రోహిత్ బాలకృష్ణుడు' షెడ్యూల్ అయి ఉన్నాయి. ఇందులో మనోజ్ సినిమా పక్కా. రోహిత్ మూవీ ఖచ్చితంగా చెప్పలేం. యుద్ధం శరణం'పై మంచి అంచనాలే ఉన్న నేపథ్యంలో ఒక్కడు మిగిలాడు'కు ఇబ్బందే. ఆగస్టు 24 నుంచి యుద్ధం శరణం' వెళ్లిపోవడం అర్జున్ రెడ్డి'కు తీపి కబురే. ఇప్పటికైతే వేరే చెప్పుకోదగ్గ సినిమాలేవీ ఆ ఆ వీకెండ్ కు షెడ్యూల్ అయి లేవు. ఇప్పటికే యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ చిత్రం సోలోగా రిలీజ్ అయితే మంచి ఓపెనింగ్స్ తెచ్చుకునే అవకాశముంది. 25న అర్జున్ రెడ్డి' రాబోతుండగా.. ముందు రోజు తమిళ డబ్బింగ్ మూవీ వివేకం' వస్తుంది. దాని వల్ల అర్జున్ రెడ్డి'కి వచ్చిన ఇబ్బందేమీ లేదు.

### బ్రూస్‌లీ బయోపిక్ సినిమాకు
## రెహ్మాన్ మ్యూజిక్





ప్రపంచం మెచ్చిన మార్షల్ ఆర్ట్స్ లెజెండ్ బ్రూస్ లీ రియల్ స్టోరీ ఆధారంగా తెరకెక్కనున్న చిత్రానికి ప్రపంచం మెచ్చిన సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహ్మాన్ మ్యూజిక్ కంపోజ్ చేయనున్నారు.

ఈ సినిమాను డైరెక్ట్ చేయబోయేది ఎవరో కాదు... అకాడెమీ అవార్డుకి నామినేట్ అయిన మరో గొప్ప ఫిలిం మేకర్ శేఖర్ కపూర్. ఇటీవల ముంబైలో జరిగిన ఓ ఇంటర్వ్యూలో శేఖర్ కపూరే స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'లిటిల్ డ్రాగన్' పేరిట తెరకెక్కనున్న ఈ సినిమాలో బ్రూస్ లీ నేపథ్యం, 1950లలో హాంగ్‌కాంగ్‌లో వున్న సామాజిక, రాజకీయ పరిస్థితులు బ్రూస్ లీపై ఎటువంటి ప్రభావాన్ని చూపించాయి ? బ్రూస్ లీ మార్షల్ ఆర్ట్స్ వైపు ఆసక్తి ఏర్పర్చుకోవడం వెనుకున్న పరిణామాలని ప్రస్తావించనున్నారు. శేఖర్ కపూర్ ఈ సినిమా గురించి వివరాలు వెల్లడిస్తూ.. బ్రూస్ లీ బయోపిక్‌కి రెహ్మాన్ అందించనుండటం మరింత ఎగ్జైటింగ్‌గా వుందన్నారు. తన కూతురు కావేరి సైతం రెహ్మాన్‌తో కలిసి ఓ పాటని కంపోజ్ చేయనున్నట్టు శేఖర్ కపూర్ తెలిపారు.

## కత్తి కథ కంచికి.. బిగ్‌బాస్ నుంచి ఇంటికి!

జూనియర్ ఎన్టీఆర్ హోస్ట్ చేస్తున్న బిగ్ బాస్ షో తెలుగు టెలివిజన్ చరిత్రలోనే బెగ్గెస్ట్ రియాలిటీ షో. ఇటీవల ప్రారంభమైన ఈ షో 27 ఎపిసోడ్‌లను పూర్తి చేసి 28వ ఎపిసోడ్‌లోకి ఎంటరైపోయింది. ఇక ఈరోజు ఎపిసోడ్ హైలైట్స్ విషయానికి వస్తే.. శని, ఆదివారాల్లో బిగ్‌బాస్ షోలో బాద్ షా ఎంట్రీ ఇస్తుండటంతో మరింత జోష్‌తో నడిచింది ఈ షో. మరోవైపు బిగ్ బాస్ హౌస్‌నుండి ఒకేసారి ఇద్దరు కన్టెస్టెంట్స్ ఎలిమినేషన్ జోన్‌లో ఉండటంతో ఆసక్తిగా సాగింది.

ఇక ఎన్టీఆర్ తనదైన స్టైల్‌లో బిగ్ బాస్‌కి ఎప్పటిలాగే ఈవారం కూడా రాకింగ్ ఎంట్రీ ఇచ్చేశాడు. బిగ్‌బాస్ కొత్త కెప్టెన్‌గా ఎన్నికైన శివబాలాజీకి శుభాకాంక్షలను తెలియజేస్తూ.. కెప్టెన్ అవకాశంతో మరో బంపర్ ఆఫర్ ఇస్తున్నామని ఈ వారం ఎలిమినేషన్ జోన్‌లో ఉన్న శివబాలాజీ సేఫ్ అయ్యారని ఎన్టీఆర్ తెలపడంతో ఎలిమినేషన్ జోన్ నుండి శివబాలాజీ బయటపడ్డాడు.

ఇక హౌస్‌లో ఇప్పటి వరకూ బెస్ట్ ఫ్రెండ్స్‌గా ఉన్న అర్చన, హరితేజలు గొడవపడటం.. ముమైత్ ఖాన్ అర్చన ఫైర్ అవ్వడం ఆతరువాత సారీచెప్పడం ఎప్పటిలాగే జరగగా.. హౌస్‌లో ఉన్న వారిని నా టీవీ ద్వారా పలికరించారు ఎన్టీఆర్. హౌస్‌లో ఉన్న ముమైత్ ఖాన్ ఆటపట్టిస్తూ.. ఏంటీ హౌస్‌లోకి మంచి



అబ్బాయి కావాలంటూ కాకాపడుతున్నావ్ ఏంటీ? అనగా తెగ సిగ్గుపడిపోతూ అవును నాకు ఒక అబ్బాయి కావాలంటూ ఎన్టీఆర్‌ని అడిగింది ముమైత్. ఇక అర్చన అస్తమానూ బాలీ.. బాలీ అంటుంటావ్ ఏంటి బాలీ అంటే ఎవరు ఇంతకీ బాలీ అని అడగగా.. బాలీ అంటే తన లవర్ అని ఆ పేరుతో వీళ్ల నన్ను ఏడిపిస్తారంటూ అసలు పేరు వేరే అంటూ తన ప్రేమ రహస్యాన్ని బయట పెట్టింది అర్చన. అయితే తన పేరు ౹ తో మొదలై ఎ తో ఎండ్ అవుతుంది కదా అని ఎన్టీఆర్ అనడంతో అవును అంటూ తెగ సిగ్గు పడిపోయింది అర్చన.

ఇక ప్రిన్స్ నువ్ డ్రాప్ అయితే తను ఫిక్స్ అయిపోయిందని ఎన్టీఆర్ ప్రిన్స్‌కి పంచ్ వేయగా.. తాను మిడిల్ డ్రాప్ అయినట్టు ప్రిన్స్ తెలిపాడు.

## 'సాహో'లో బాలీవుడ్ బ్యూటీ ఫైనల్?



'బాహుబలి' ప్రాజెక్టు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్‌ను నేషనల్ స్టార్‌ను చేసింది. 'బాహుబలి' తర్వాత ఆయన నుండి మరో సినిమా ఎప్పుడొస్తుందా? అని తెలుగు అభిమానులతో పాటు ఇండియా వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ నెక్ట్స్ మూవీ 'సాహో' గురించి ఏ చిన్న అప్డేట్ వచ్చినా టాలీవుడ్, ాలీవుడ్... ఇలా అన్ని వుడ్లకు సంబంధించిన ప్రేక్షుకులు ఆసక్తిగా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో హీరో ఎవరు అనే విషయంలో ఇప్పటి వరకు సరైన క్లారిటీ లేదు. మొదట అనుష్కను అనుకున్నప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆమె ఈ ప్రాజెక్టు చేయడం లేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం 'సాహో'లో బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ ఫైనల్ అయిందని, ప్రభాస్ సరసన సుజీత్ దర్శకత్వంలో చేసేందుకు ఆమె సైన్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అఫీషియల్‌గా ఈ విషయం ఖరారు కావాల్సి ఉంది.


# సెమీఫైనల్స్‌లో ప్రవేశించిన జట్లు

## హెూరాహెూరీగా డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ



విజయవాడ: ద.మ.రైల్వే విజయవాడ డివిజన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న 12వ డీఆర్ఎం కప్ వాలీబాల్ టోర్నీ హెూరాహెూరీగా సాగుతోంది. శనివారం జరిగిన క్వార్టర్స్ మ్యాచ్‌లకు సీనియర్ సెక్షన్ ఇంజినీర్ సీహెచ్‌సత్యమూర్తి, అంతర్జాతీయ ఛాలెంజ్డ్ అథ్లెట్ ఎస్.తిరుమలైకుమార్ అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. క్వార్టర్స్‌లో ఎలక్ట్రికల్ జట్టు 25-19, 25-11 స్కోర్ తేడాతో అకౌంట్స్ జట్టుపై, ఇంజినీరింగ్ జట్టు 25-16, 25-14 తో ఎలక్ట్రికల్ (టీఆర్ఎస్‌వో) జట్టుపై, మెకానికల్ (సీ అండ్ డబ్ల్యు) జట్టు 25-19, 25-18 తో ఆపరేటింగ్ జట్టుపై, డీఎల్ఎస్ జట్టు 25-16, 25-19తో కమర్షియల్ జట్టుపై విజయం సాధించి సెమీ ఫైనల్‌లో ప్రవేశించాయి. సెమీ ఫైనల్స్, త ృతీయ స్థానం కోసం జరిగే మ్యాచ్‌లను ఈ నెల 14న నిర్వహిస్తామని వెలోరే ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు.

# వార్షికోత్సవ హారతి



ఇబ్రహీంపట్నం: నదుల అనుసంధానం అపర భగీరథుడ్కెన సీఎం చంద్రబాబు వల్లే సాధ్యమైందని దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు అన్నారు. పవిత్ర సంగమం వద్ద ఏర్పాటు చేసిన పుష్కర హారతి ప్రథమ వార్షికోత్సవంలో మంత్రులు మాణిక్యాలరావు, దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందఠరేగా మాణిక్యాలరావు మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదురొడ్డి పట్టిసీమ నీటిని క ృషా? నదిలో కలిపిన ఘనత మంత్రి ఉమామహేశ్వరరావు, సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దేశం మొత్తానికి అనుసంధానం ఆదర్శంగా నిలిచిందన్నారు. నదుల కలయికతో క ృషా? డెల్టాలో సిరులు పండుతున్నాయని అన్నారు. ఈ ఏడాది ముందుగా నీటిని విడుదల చేసి రెండు జిల్లాల్లో సాగుకు ఇబ్బంది లేకుండా చేశారని గుర్తు చేశారు. పవిత్ర సంగమం సూార్తితో మరిన్ని అనుసంధానాలకు ముఖ్యమంత్రి, మంత్రి ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. నిత్య హారతి కార్యక్రమం ప్రతి ఒక్కరిలో ఓ ఆధ్యాత్మిక భావన తీసుకురావడానికి దోహదపడుతోందన్నారు. మంత్రి దేవినేని మాట్లాడుతూ సంగమ ప్రాంతంలో హారతి ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. దుర్గగుడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య హారతి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తోందని అన్నారు.



అనంతరం 6.50 నిమిషాలకు ప్రారంభమైన హారతి కార్యక్రమంలో మంత్రులతో పాటు జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, దుర్గగుడి ఛైర్మన్ గౌరంగబాబు, ఉన్నతాధికారులు మన్‌మోహన్‌సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్క ృతిక కార్యక్రమాలు.. సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి. న ృత్యాలు, కోలాటం, వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

హారతి కార్యక్రమాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులు మహిళల కూచిపూడి న ృత్యం చూస్తూ తన్మయత్వం చెందారు. దేదీప్యమాన కాంతులతో సంగమ ప్రాంతం వెలిగిపోయింది.

# ట్రాక్ సైతం కన్నీళ్లు పెట్టుకుంది

## కన్నీటి సాగరంలో సగటు అభిమాని



న్యూయార్క్: ఆ పరుగుచూడాలనుకున్నారు. ఆ అపురూప క్షణాల్ని మనసులో శాశ్వతంగా పదిలపరుచుకోవాలని ఉబలాటపడ్డారు. స్టేడియానికి పోటెత్తిన ప్రతి క్రీడాభిమాని.. జమైకా చిరుత చివరి పరుగును తమ మదిలో ఒక మధుర స్మృతిగా నిలుపుకోవాలనుకున్నారు. పురుషుల 4స100 రిలే తుది పరుగు మొదలు కాకముందే కళ్లప్పగించి చూడటం మొదలెట్టారు. ఆ క్షణాల్ని ఏ మాత్రం మిస్ అయినా.. ఇంకెప్పటికీ చూడలేమన్న ఆత్రుత అక్కడున్న వారందరిలో కనిపించింది.తమ అభిమాన క్రీడాకారుడ్ని పోత్సహించేందుకు అరుపులతో మైదానాన్ని హోరెత్తించేస్తున్నారు.

క్రీడాభిమానులంతా ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న క్షణాలు దగ్గర పడుతున్న కొద్దీ మైదానంలో ఉత్కంఠ అంతకంతకూ పెరిగిపోయింది. అప్పటికే ట్రాక్ మీద ఉండి.. అంతలోనే వాయువేగంతో దూసుకెళ్లి ఫినిషింగ్ లైన్‌ను టచ్ చేసి.. బంగారు పతకాన్ని ముద్దాడే క్షణాలు మరికాసేపట్లోనే అన్న భావన సగటు అభిమానిని మరింత ఉత్తేజితుల్ని చేసింది.

**కానీ.. అంతలోనే**

అనుకున్నట్లే పరుగు ప్రారంభమైంది. సహచరుడు బోల్ట్‌కు బ్యాటన్ అందించాడు. అందరూ బోల్ట్.. బోల్ట్ అంటూ కేకలు వేస్తూ ప్రోత్సహిస్తున్నారు. విజయ తీరాన్ని తాకడానికి ఇంకొన్ని క్షణాలు మాత్రమే ఉన్నాయి. కానీ.. బోల్ట్ పరుగులో వేగం సన్నగిల్లుతోంది. ఏం జరిగిందో తెలుసుకునే లోపే బోల్ట్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. జమైకన్ అభిమానుల ఉత్సాహం ఆవిరైంది.

వారి అరుపులు ఆగిపోయాయి. వారి కళ్లను వారే నమ్మలేకపోతున్నారు. విజయ గర్వంతో కెరీర్ ముగిస్తాడనుకుంటే.. పతకం లేకుండానే మానవ చిరుత తన కెరీర్‌ను ముగించటం షాక్‌కు గురి చేసింది. ఏ అభిమాని కలలో కూడా వూహించ్ని పరిణామం చోటు చేసుకోవటంతో అందరూ షాక్‌లో ఉండిపోయారు.

**కన్నీరు పెట్టించేలా..**

గాయం కారణంగా పరుగు ఆపేసి కుప్పకూలిన బోల్ట్‌ను చూసి ఫిజియో వీల్‌చైర్‌పై కూర్చోబెట్టి పరుగు పూర్తి చేయించాలని భావించగా.. అతని సహచరులు మాత్రం అందుకు భిన్నంగా ఆలోచించారు. కాళ్ల కింద చక్రాలు ఉన్నాయేమోనని అనిపించే పరుగుల వీరుడుకి వీడ్కోలు పలకాల్సిన తీరు
ఇలా కాదనుకున్నట్లున్నారు అతని సహచరులు. తమ భుజాలపై బోల్ట్ చేతులు వేసుకొన్న మెక్‌లాడ్, జూలియన్, బ్లేక్, రోజ్ అతనికి ఐతమిస్తూ పరుగు పూర్తి చేయించారు.

# శ్రీలంక 135 ఆలౌట్



క్యాండీ: హార్దిక్ పాండ్యా.. ఇన్నాళ్లూ వన్డేలు, టీ20లకే పరిమితమైన ఈ హార్డ్ హిట్టర్ ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లోనూ తనదైన మార్క్ చూపించాడు. శ్రీలంకతో మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అతను విశ్వరూపం చూపించాడు. ఆడుతున్నది టెస్ట్ మ్యాచే అయినా.. టీ20 స్టైల్లో చెలరేగాడు. కేవలం 86 బంతుల్లోనే టెస్టుల్లో తొలి సెంచరీ చేశాడు పాండ్యా. అందులో 7 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ క్రమంలో మరో అరుదైన రికార్డును అందుకున్నాడతడు. తొలి గంటలోనే మూడు వికెట్లు తీసి ఊపు మీదున్న లంక బౌలర్లకు దిమ్మదిరిగే షాకిచ్చాడు పాండ్యా. ముఖ్యంగా స్పిన్నర్ సందకన్ బౌలింగ్‌లో చెలరేగి ఆడాడు. ఒకే ఓవర్లో ఏకంగా 26 రన్స్ చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో ఒక ఓవర్లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా రికార్డు

**సృష్టించాడు పాండ్యా**

ఇన్నింగ్స్ 116వ ఓవర్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదాడు. తొలి రెండు బంతులు ఫోర్లు, ఆ తర్వాత మూడు వరుస సిక్సర్లు.. ఆరో బంతి డాట్.. ఇలా ఒకే ఓవర్లో మొత్తం 26 పరుగులు. గతంలో 24 పరగులతో కపిల్ దేవ్, సందీప్ పాటిల్ పేరు మీదున్న రికార్డును పాండ్యా అధిగమించాడు. ఈ లిస్ట్‌లో 28 పరుగులతో బ్రియాన్ లారా పేరిట వరల్డ్ రికార్డు ఉంది. 2004లో అతను సౌతాఫ్రికాపై ఈ ఘనత సాధించాడు. ఇక ఒకే ఓవర్లో మూడు వరుస సిక్సర్లు కొట్టడం మూడు నెలల్లో పాండ్యాకిది మూడోసారి. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్థాన్‌పై రెండు ఓవర్లలో వరుసుగా మూడేసి సిక్సర్లు బాదాడు. ఇక ఎనిమిదో స్థానంలో ఆడుతూ.. అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఇండియన్ బ్యాట్స్‌మన్‌గానూ పాండ్యా నిలిచాడు.

# చైనాలో భారతీయుడికి చేదు అనుభవం

బీజింగ్: చైనా విమానాశ్రయంలో ఓ భారతీయుడికి చేదు అనుభవం ఎదురైంది. అక్కడి విమానాశ్రయ సిబ్బంది భారతీయ వ్యక్తితో అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దుర్భాషలాడినట్లు అతడు ఫిర్యాదు చేశాడు. షాంఘై పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారతీయుల వాదనను మాత్రం చైనా విదేశాంగశాఖ కొట్టిపారేస్తోంది. ఈ వివాదం భారత విదేశాంగశాఖ మంత్రి సుష్మా స్వరాజ్ దృష్టికి వచ్చినట్లు పీటీఐ వెల్లడించింది. చె%నా విమానాశ్రయ సిబ్బందిపై ప్రయాణికుడు దిల్లీలో ఫిర్యాదు చేశాడు. నార్త్ అమెరికన్ పంజాబీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్నం సింగ్ ఛహల్‌కు షాంఘై విమానాశ్రయంలో ఈ ఘటన ఎదురైంది. దీన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఎగ్జిట్ గేట్ దగ్గర విమాన సిబ్బంది తనను దుర్భాషలాడుతూ మాట్లాడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఛహల్ ఆగస్టు 6న న్యూదిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్లాల్సి ఉంది.. చె%నా విమానాశ్రయంలో దిగిన ఆయన మరో విమానం ఎక్కాల్సి ఉండగా ఈ ఘటన జరిగింది. అయితే.. ఈ ఘటనపై స్పందించిన చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ ఛహల్ పట్ల చాలా మర్యాదపూర్వకంగా ప్రవర్తించామని చెప్పుకొచ్చింది.






# లేజర్ షో పనులు వేగవంతం

## పర్యాటక శాఖ ఎండీ హిమాన్షు శుక్లా

భవానీపురం, న్యూస్‌టుడే: క ృషా?నది మధ్యలో ఉన్న భవానీ ద్వీపంలో నిర్మిస్తున్న లేజర్ షో, వాటర్ ఫౌంటేన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పర్యాటక శాఖ ఎండీ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. ద్వీపంలో చేపడుతున్న నిర్మాణ పనులను ఎండీ శనివారం సాయంత్రం పరిశీలించారు.

ఈ సందఠరేగా హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ద్వీపానికి నూతన శోభను తీసుకుని వచ్చే ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెండు నెలల వ్యవధిలోనే పనులు పూర్తి చేసి నగర వాసులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ఆ పనులు పూర్తయితే రాష్ట్రంలోనే ద్వీపానికి పర్యాటకంగా ప్రత్యేక గుర్తింపు వస్తుందని, ద్వీపానికి వచ్చే వారి సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వీపంపై ప్రత్యేకంగా ద ృష్టి సారించారని, త్వరలో మరిన్ని అభివ ృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు.

కార్యక్రమంలో ఈడీ ఉమామహేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.





Editor : Bete Sai Trilok, Printed and Published by Bete Chandra Sekhar on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published from D.No:58-3-15/1A, Atchamma Street, Patamata, Vijayawada-520 010, A.P. and Printed at VIJAYABHANU PRESS, D.No.9-3-17, Pithapuram Colony, Visakhapatnam -530 003, RNI No.APTEL/2008/24468, ☆ e-mail: vijayabhanudaily@gmail.com